
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




సంపుటి :1 సంచిక: 171 హైదరాబాద్ శనివారం 2 -03 - 2024 పేజీలు: 8 రూ.4/-

## త్వరలోనే రైతు కమిషన్, విద్యా కమిషన్

## - సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** త్వరలోనే రాష్ట్రంలో రైతు కమిషన్, విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. మన విద్యా విధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని అన్నారు. రైతులు, కౌలు రైతుల సాధక బాధకాలు, వాళ్ల సంక్షేమం, వ్యవసాయ రంగంలో సంస్కరణలకు సంబంధించి రైతు కమిషన్ తగిన సలహాలు సూచనలు అందిస్తుందని తెలిపారు. శుక్రవారం సచివాలయంలో వివిధ సామాజిక సంస్థలు, పౌర సమాజ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇష్టాగోష్టి ముచ్చటించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరా పార్కు వద్ద ధర్నా చౌక్‌ను తెరిచామని, ప్రజా భవన్‌ను ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు అనువుగా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకే ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాలకు దరఖాస్తులను

వివరాలు 2లో

## 16 రాష్ట్రాలకు బిజెపి అభ్యర్థుల ఖరారు

- తొలి జాబితాలోనే మోడీ, షా, రాజ్‌నాథ్ సింగ్
- కిషన్ రెడ్డి, బండి, ధర్మపురికి అవే సీట్లు
- నేడో రేపో 110 మంది పేర్లతో మొదటి జాబితా




**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేసేందుకు సమావేశమైన బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ(సిఇసి) దాదాపు 16 రాష్ట్రాల కోసం పార్టీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు తెలుస్తోంది. తొలి జాబితాలోనే చాలా మంది పార్టీ ప్రముఖులకు చోటు దక్కనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సభ్యులుగా గల సిఇసి గురువారం పార్టీ ప్రధాన కార్యాలయంలో సమావేశమై ఐదు గంటలకు పైగా చర్చలు జరిపింది. ఉత్తర్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, అస్సాం, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, గోవా, ఉత్తరాఖండ్, తెలంగాణతోపాటు మరికొన్ని రాష్ట్రాల నుంచి బరిలో నిలిపే అభ్యర్థులను ఈ సమావేశంలో నిర్ణయించినట్లు తెలుస్తోంది. సమావేశానికి ముందు ప్రధాని నరేంద్ర మోడీని ఆయన నివాసంలో అమిత్ షా, నడ్డా కలుసుకుని చర్చలు జరిపారు.ప్రధాని నరేంద్ర మోడీ ప్రస్తుతం వారణాసి నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా అమిత్ షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి, రాజ్‌నాథ్ సింగ్ ఉత్తర్ ప్రదేశ్‌లోని లక్నో నుంచి లోక్‌సభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రానున్న ఎన్నికలలో కూడా ఈ ముగ్గురు అవే స్థానాల నుంచి పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. వీరితోపాటు ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉన్న మరికొందరు కేంద్ర మంత్రులు కూడా లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే అవకాశం ఉంది.

వివరాలు 2లో

## కామధేనువు లాంటి కాళేశ్వరాన్ని కాపాడుకోవాలి : కేటీఆర్

**తెలంగాణ వీణ/మేడిగడ్డ:** రాబోయే రోజుల్లో పంటలు ఎండిపోకూడదంటే.. కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టును కాపాడుకోవాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. మేడిగడ్డలో కుంగిన మూడు పిల్లలను సరి చేయకుండా.. కావాలనే కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. అన్నారం బరాజ్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ నాయకులు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు వాస్తవాలు తెలియజేసేందుకు చలో మేడిగడ్డ పర్యటనకు వచ్చామని తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మేడిగడ్డ, అన్నారం బరాజ్‌ను సందర్శించాం. కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క సమగ్ర స్వరూపాన్ని ఈ రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి అర్థమయ్యే విధంగా తెలియజేస్తామని పేర్కొన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మేడిగడ్డ బరాజ్ అన్నట్టు కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూడు బరాజ్‌లు, 15 రిజర్వాయర్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 273 కిలోమీటర్ల టన్నెల్స్, 1500 కిలోమీటర్ల కెనాల్స్ కలిపితే కాళేశ్వరం అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లాభం జరగబోయే

వివరాలు 2లో



## ఏప్రిల్ మొదటి వారంలో లోక్‌సభ ఎన్నికలు

- దేశ ప్రజల కోసం మోడీ అనేక సంక్షేమ పథకాలు అమలు
- విజయ సంకల్ప యాత్రలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ మొదటి వారంలో జరుగనున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం విజయ సంకల్ప యాత్రలో భాగంగా వారసిగూడాలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలో అవీనితిరహిత, శాంతి భద్రతలు బడుగు బలహీనులకు సంక్షేమ పాలనకు అందించే విధంగా తొమ్మిదిన్నర ఏళ్ళుగా మోడీ ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందన్నారు. ఈ దేశం కోసం, పిల్లల భవిష్యత్, పేదల ప్రజల సంక్షేమం కోసం ఓటు వేసే విధంగా ప్రజలను చైతన్యం చేయడానికే విజయ సంకల్ప యాత్ర జరుగుతుందని పేర్కొన్నారు.గత నెల 20వ తేదీ నుండి ఈ యాత్రలు కొనసాగుతున్నాయని, అంబర్ పేటలో చౌరస్తాలో జరిగే సభతో మన యాత్ర పూర్తి అవుతుందని, కరోనా వంటి కిష్ట సమయంలో దేశాన్ని మోడీ ఎలా కాపాడారో అందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. గత పాలకుల హయాంలో హైదరాబాద్‌తో పాటు దేశంలోని ముంబై వంటి నగరాలలో పాకిస్థాన్ ఐఎస్ఎస్ ఉగ్రవాదుల దాడులను చూశామన్నారు. మోడీ పాలన ప్రారంభమైన తరువాత దేశం ప్రశాంతంగా మారిందని, భారత్‌ను ప్రపంచదేశాలు పొగిడే విధంగా చేశారన్నారు. దేశంలో బెస్ట్ లీడర్‌గా వెలుగొందుతున్నారని, అన్ని సర్వేలలో మోడీ టాప్ లో నిలుస్తున్నారని, 5 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నారన్నారు. అందరికి కడుపు నింపడానికి ఉచితంగా బియ్యం ఇస్తున్నారని, మరో 5 ఏళ్ళ పాటు ఉచిత బియ్యాన్ని పంపణీ చేయనున్నట్లు తెలిపారు. అయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా అందిస్తున్నట్లు దేశంలో ప్రతి మహిళకు వంట గ్యాస్ అందించిన చరిత్ర బిజెపి ప్రభుత్వాదేనన్నారు.అంతేకాకుండా గ్రామ పంచాయితీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, బొగ్గు, 2జీ కుంభకోణాలతో రూ.12 లక్షల కోట్లను కాంగ్రెస్ పార్టీ దోచుకుందని, దీంతో ప్రజలు అవీనితిరహిత పాలకుడు కావాలి అని మోడీని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వంలో ఒక్క రూపాయి అవీనితి కూడా జరగలేదని, ఎవరూ కూడా మోడీని అవినీతిపరుడు అని వేలు పెట్టి చూపలేరని, దేశ ప్రజల భవిష్యత్, పిల్లల భవిష్యత్, పేదల సంక్షేమం కోసం కంకణం కట్టుకొని నీతి నిజాయితీతో పని చేసే నాయకుడు మోడీ. త్వరలో జరిగే ఎన్నికల్లో మరోసారి బిజెపి రావాలని దేశ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

## బిఆర్ఎస్‌కు షాక్.. బిజెపిలో చేరిన ఎంపి బిబి పాటిల్

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. బిఆర్ఎస్ ఎంపిలు ఒక్కొక్కరుగా పార్టీకి రాజీనామా చేస్తూ బిజెపిలో చేరుతున్నారు. తాజాగా శుక్రవారం జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్ బిఆర్ఎస్ కు రాజీనామా చేశారు. ఈరోజుల ఢిల్లీలో బిజెపి అగ్రనేత తరుణ్ చుగ్ సమక్షంలో పాటిల్ కమలం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తరుణ్ చుగ్.. ఆయనకు పార్టీ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. అనంతరం తరుణ్ చుగ్ మాట్లా డుతూ.. తెలంగాణను బిఆర్ఎస్ చర నుంచి విడిపిం చామన్నారు. ఇక బిఆర్ఎస్ లో ఎవరూ మిగలరని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతోనే బిఆర్ఎస్ పని అయిపో యిందని ఇప్పుడు బిజెపి, కాంగ్రెస్ మధ్యే పోటీ ఉంటు ందన్నారు. తెలంగాణలో ఈసారి మెజార్టీ స్థానాలను బిజెపి గెలుస్తుందని.. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తరుణ్ చుగ్ అన్నారు.కాగా, నిన్న నాగర్ కర్నూల్ ఎంపి రాములు తన కొడుకుతో కలిసి బిజెపిలో జాయిన్ అయ్యారు.




## ఇంటర్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు: సిఎస్ శాంతికుమారి



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రంలో జరుగుతున్న ఇంటర్ పరీక్షల నిర్వాహణలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హెచ్చరించారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ, ప్రజాపాలన సేవా కేంద్రాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమీషనర్లు, ఎస్‌పిలతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిజిపి రవి గుప్తా, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు బుర్రా వెంకటేశం, ఎస్ఏ.ఎం.రిజ్వి, నదీమ్ అహ్మద్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటం ఆడే ఏవిధమైన చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లాలో ఇంటర్ పరీక్షా పేపర్ లీకేజీకి ప్రయత్నించిన పలువురు అధ్యాపకులు, సిబ్బందిని గుర్తించి వారిని అరెస్టు చేయడమే కాకుండా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. ఇంటర్ పరీక్షలలో మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1521 పరీక్ష కేంద్రాలలో సుమారు 9,80,000 మంది విద్యార్థులు హాజరవుతున్నారని చెప్పారు.కేంద్రాలలోనికి ఉన్నతాధికారులతో సహా ఏ ఉద్యోగి కూడా సెల్ ఫోన్ లను తీసుకెళ్లడం నిషేదించినట్టు స్పష్టం చేశారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని రకాల పరీక్షలను సజావుగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలనేది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్లు ప్రణా ళికా బద్ధంగా పని చేయాలని సూచించారు. ప్రతి రోజు పరీక్షల పూర్తి అయిన అనంతరం జిల్లాలోని సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని, పరీక్షల నిర్వహణపై సోషల్ మీడి యాలో వచ్చే తప్పుడు వార్తలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంటర్ పరీక్షల పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయని,ఈపరీక్షలకుకూడాఇదే నియమనిబంధనలు పాటించాలని తెలియజేశారు.

## 16 రాష్ట్రాలకు బిజెపి అభ్యర్థుల ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

వీరికి కూడా తొలి జాబితాలోనే చోటు దక్కే అవకాశం ఉంది. తొలి జాబితాలో 110 మందికి పైగా అభ్యర్థుల పేర్లు ఉండనున్నట్లు వర్గాలు తెలిపాయి. అయితే పార్టీ అనుసరిస్తున్న సాంప్రదాయం ప్రకారం పనితీరు మెరుగ్గా లేని లేదా రాజకీయ పరిస్థితుల మేరకు చాలా మంది ప్రస్తుత ఎంపీలకు ఈ ఎన్నికల నుంచి తప్పించే అవకాశం ఉందని వారు చెప్పారు. బిజెపికి ప్రధాన మిత్రపక్షాలు ఉన్న బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు లేదా పొత్తులు ఇంకా కుదరని ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఇప్పటివరకు చర్చకు రాలేదని తెలుస్తోంది. ఉత్తర్ ప్రదేశ్‌లో ఆరు సీట్లను మిత్రపక్షాలకు వదిలిపెట్టాలని బిజెపి భావిస్తోంది. జయంత్ సింగ్ సారథ్యంలోని ఆర్ఎల్‌డి ఇంకా బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఎలో చేరనప్పటికీ ఆయన ఇందుకు తగ్గ సూచనలు పంపించారు. అనేక స్థానాలకు అభ్యర్థులను సిఇసి ఖరారు చేసినప్పటికీ వాటిలో చాలా పేర్లు తొలి జాబితాలో ఉండకపోవచ్చని వర్గాలు వెల్లడించాయి. కేంద్ర మంత్రులు రాజీవ్ చంద్రశేఖర్, భూపేందర్ యాదవ్, మాన్సుఖ్ మాండవీయ, ధర్మేంద్ర ప్రధాన్, జ్యోతిరాదిత్య సింధియా, పరుషోత్తం రూపాలా బరిలో అభ్యర్థులుగా నిలవనున్నారు. కేరళలోని తిరువనంతపురం నుంచి వరుసగా మూడుసార్లు ఎన్నికైన కాంగ్రెస్ ఎంపి శశి థరూర్‌పైన రాజీవ్ చంద్రశేఖర్‌ను నిలిపే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు సాగుతున్నాయి. తెలంగాణకు చెందిన నలుగురు బిజెపి ఎంపీలలో ముగ్గురి పేర్లు ఖరారైనట్లు వర్గాలు తెలిపాయి.కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ధర్మపురి అరవింద్ ప్రస్తుతం తాము ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్ నుంచే పోటీ చేయనున్నట్లు వారు చెప్పారు. ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించడానికి ముందే లోక్‌సభ అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని బిజెపి యోచిస్తున్నట్లు తెలుస్తోంది. 2019 ఎన్నికలలో ఓటమిపాలైన స్థానాలనే లక్ష్యంగా చేసుకున్న బిజెపి తొలి జాబితాలోనే వాటిలో కొన్నిటికి అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. బిజెపి ప్రకటించే అభ్యర్థుల జాబితాలలో చోటు కోల్పోయే ప్రముఖులు ఎవరు..కొత్తవారికి ఎంత మందికి స్థానం లభిస్తుంది..పార్టీ చేయబోయే ప్రయోగాలు ఏమిటి..వంటి అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## కామధేనువు లాంటి కాళేశ్వరాన్ని కాపాడుకోవాలి : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయకట్టు రైతాంగానికి వాస్తవాలు చెప్పాల్సిన అసవరం ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం. 1.6 కి.మీ. మేడిగడ్డ బరాజ్‌లో 83 పిల్లర్లు ఉన్నాయి. అందులో మూడు పిల్లర్ల వద్ద సమస్య వస్తే మొత్తం కాళేశ్వరం వృథా అయిందని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గంగా ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల పక్షాన ప్రధాన ప్రతిపక్షంగా పోరాడుతాం. మేడిగడ్డ బరాజ్‌కు మరమ్మతులు చేసి నీళ్లు విడుదల చేయాలి. బీఆర్ఎస్‌పై బురద జల్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని కేటీఆర్ పేర్కొన్నారు.

## సిరిసిల్లలో పోటీ చేద్దాం..

### రా.. కెటిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి సవాల్




**తెలంగాణ వీణ/హైదరాబాద్:**ఎమ్మెల్యేలుగా ఇద్దరం రాజీనామా చేసి పోటీ చేద్దామంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో ఎంపిగా పోటీ చేద్దాం.. దమ్ముంటే రా అంటూ కెటిఆర్, సిఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. దీంతో కెటిఆర్ వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ..“ఎమ్మెల్యేలుగా ఇద్దరం రాజీనామా చేద్దాం.కేటీఆర్‌పై నేను సిరిసిల్లలో పోటీ చేస్తా.. ఓడిపోతే, శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా. సిరిసిల్లలో కేటీఆర్ ఓడిపోతే.. బిఆర్ఎస్ పార్టీ మూసేస్తామని ప్రకటించాలి” అంటూ మంత్రి కోమటిరెడ్డి సవాల్ విసిరారు.

## మేడిగడ్డతో రాజకీయం చేయొద్దు: పోచారం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే ప్రతిష్టాత్మకమైనదని బిఆర్ఎస్ నేత, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం బిఆర్ఎస్ నేతలు తెలంగాణ భవన్ నుంచి మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరారు. ఈ సందర్భంగా పోచారం మీడియాతో మాట్లాడారు. లక్షలాది ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా కెసిఆర్ నిర్మించారని, తెలంగాణలో కరువును పారద్రోలేలా కాళేశ్వరం నిర్మించారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో జరిగినట్లు లేనిది ఉన్నట్టు చూపుతోందని, కాళేశ్వరం ప్రాజెక్టును జీర్ణించుకోలేక దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. రైతుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ ఆనకట్టలోని 84 పిల్లర్లలో మూడు మాత్రమే కుంగిపోయాయని, లోపాలను సవరించాలి కానీ రాజకీయం చేయొద్దని చురకలంటించారు. రాజకీయం చేసేందుకు మేడిగడ్డను వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. కారు టైర్ పంక్చర్ అయితే బయట పడేస్తామా? అని పోచారం ప్రశ్నించారు.

# త్వరలోనే రైతు కమిషన్, విద్యా కమిషన్ : సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, విద్యుత్ పరిస్థితి, సాగునీటి రంగం పరిస్థితిపై పూర్తి వివరాలతో అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు. మహిళలు, నిరుపేద కుటుంబాలకు లబ్ధి చేకూర్చేలా ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. రైతులు, నిరుద్యోగులకు మేలు చేసేందుకు మరిన్ని చర్యలు చేపడుతామన్నారు. ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, యోగేంద్ర యాదవ్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, రమ మేల్కొటే, ప్రొఫెసర్ రియాజ్, ప్రొఫెసర్ పురుషోత్తం, గాదె ఇన్నయ్య, తదితర ప్రతినిధులు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

### కౌలు రైతుల రక్షణకు అఖిలపక్ష సమావేశం..

కౌలు రైతుల రక్షణకు సంబంధించి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని రేవంత్ చెప్పారు. అందరి సూచనలు, సలహాలు ఆధారంగా కౌలు రైతుల రక్షణకు చట్టం తీసుకురావాలనే ఆలోచనలను పంచుకున్నారు. రైతు భరోసా అనేది రైతులకు పంటలకు పెట్టుబడి సాయంగా అందించేదని, రైతు భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. నిస్సహాయులకు, నిజమైన లబ్దిదారులకు అవసరమైతే చెప్పిన దానికంటే ఎక్కువ సాయం చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉందని చెప్పారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో పంట మార్పిడి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరముందని, అన్ని పంటలు విస్తరించేలా రైతులు సరికొత్త విధానాలను అనుసరించాలని సీఎం రేవంత్ అన్నారు.

### 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లు నెలకొల్పుతాం..

రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాలయాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని సీఎం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలను వేర్వేరు చోట్ల కాకుండా, దాదాపు 25 ఎకరాల్లో ఒకే ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. పైలట్ ప్రాజెక్టుగా ముందుగా కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ నెలకొల్పుతామని అన్నారు. దశల వారీగా అన్ని నియోజకవర్గాలకు విస్తరిస్తామన్నారు. దీంతో కుల, మత వివక్ష తొలిగిపోతుందన్నారు. విద్యార్థుల ప్రతిభా పాఠవాలతో పాటు పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. గురుకులాల నిర్వహణ, పర్యవేక్షణ, అజమాయిషీ మరింత సమర్థంగా జరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

### నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తాం..

నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని రేవంత్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న చిక్కుముడులు తొలగించి ఉద్యోగాలను భర్తీ చేసినట్లు సీఎం గుర్తు చేశారు. గ్రూప్ 1, మెగా డీఎస్సీ నోటిఫికేషన్లు విడుదలయ్యాయని చెప్పారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామన్నారు.

# అట్టహాసంగా గృహ జ్యోతి పథకం ప్రారంభం

**- జీరో బిల్లులు మధిరలో భట్టి, వరంగల్‌లో కొండా సురేఖ - మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క లబ్దిదారులకు అందజేత - మిగతా జిల్లాలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు ప్రారంభం**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకం అట్టహాసంగా ప్రారంభించింది. శుక్రవారం వినియోగదారులకు జీరో బిల్లులు జారీకి శ్రీకారం చుట్టింది. ఇటీవల ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా గృహ జ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్‌ను అందించేందుకు రేవంత్ సర్కార్ నడుం బిగించింది. తెల్లరేషన్ కార్డులు కలిగి ఉండి, ఆధార్ కార్డులతో అనుసంధానం చేసి,ప్రజాపాలన సమయంలో పథకానికి దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు నెలవారీ వినియోగం 200 యూనిట్ల లోపు ఉంటే జీరో బిల్లులు జారీ చేస్తామని అధికారులు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలో మంత్రులతో పాటు, స్థానిక ఎమ్మెల్యేలు పథకం ప్రారంభించి ప్రభుత్వం పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని వాగ్దానం చేశారు.ఇటీవల రాష్ట్ర సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కలు లాంఛనంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయంగా విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో ఇద్దరు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి జీరో బిల్ తీసి గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను త్వరలోనే అమలు చేస్తామని, విపక్ష పార్టీలు చేసే విమర్శలు నమ్మవద్దని, రాజకీయ లబ్ది కోసం పాకులాడే నాయకులను వచ్చే ఎన్నికల్లో అడ్రస్సు లేకుండా చేయాలని సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.వరంగల్‌లోని భగత్ నగర్‌లో 200 యూనిట్ల ఉచిత జీరో కరెంట్ బిల్ ను రాష్ట్ర పర్యావరణ అటవీ, దేవాలయ శాఖ మంత్రి కొండా సురేఖ లబ్దిదారులకు జీరో బిల్లు అందచేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద వారి ఇంట్లో ఉచిత కరెంట్ వెలుగులు ప్రసాదించడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమం గత 27న సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు బట్టి విక్రమార్క వివిధ మంత్రుల సమక్షంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు . నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా 6 గ్యారంటీలను తీసువచ్చామని , పూర్తి విశ్వాశంతో మమల్ని ప్రజలు ఆదరించారని హర్షం వ్యక్తం చేశారు. గృహ జ్యోతి ఫథకం పేదల జీవితాల్లో వెలుగులు ని ం వ ు త ం ు ం ద న్నా ర ు . వి ద ్యు త్ వినియోగదారులకు తెల్ల రేషన్ కార్డు ఉండి, అర్హులైన వారికి నేటి నుండి గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు జీరో కరెంట్ బిల్ అందిస్తున్నామని పంచాయితీ రాజ్, గిరిజన , శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. మహబూబాబాద్ లో కొత్తగూడ , గంగారాం మండలాల్లో లబ్దిదారులు బిల్లులు అందజేశారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 6 గ్యారంటీలను నెరవేరుస్తున్నామని అందులో భాగంగా జీరో కరెంట్ బిల్లును స్వయంగా అందచేసినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు గృహ జ్యోతి పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎవరైనా గృహ జ్యోతి పథకం పొందడానికి అర్హులైన వారు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోకుండా ఉంటే, తమ పరిధిలోని ఎంపిడివో, మున్సిపల్ కార్యాలయాల్లో విద్యుత్ కనెక్షన్ నెంబర్, తెల్ల రేషన్ కార్డుతో అనుసంధానమైన ఆధార్ కార్డుతో కలిపి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతరం బావురుగొండలో 100కెవిఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఛార్జ్ చేసి 101 వ్యవసాయ లబ్దిదారులకు విద్యుత్ సరఫరా ప్రారంభించారు. తెలంగాణ రైతు ప్రభుత్వం పాలిస్తుందని పేర్కొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు: మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని బిజెపి నేత,మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తమ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాట్లు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత మూడు నెలల్లో భారతదేశ జీడీపీ ఎనిమిది శాతానికి పెరిగిందని, ఇది రాత్రికి రాత్రి జరిగినది కాదని దీని వెనుక కేంద్రం, మోడీ కృషి ఎంతో ఉందన్నారు. సంక్షేమ పథకాలంటే ప్రజలకు మంచి జరిగేలా ఉండాలని కానీ ఉచితాలు, కులాల వారీగా ఇస్తామని మభ్య పెట్టేలా ఉండకూడదన్నారు.ఇప్పుడు ఉన్న ప్రభుత్వం గతంలో ఉన్న సర్కార్‌తో పోల్చి చూస్తే నయమేనన్నారు. బిఆర్ఎస్ ఉన్నప్పుడు అసెంబ్లీలో బూతులు వాడే వారని, ఈసారి అసెంబ్లీ కొంత హుందాగా నడిచిందని ఇది సంతోషించదగ్గ విషయమన్నారు. కొత్త ప్రభుత్వం చేతిలో బిఆర్ఎస్ చిప్ప పెట్టి పోయిందని, రైతుబంధు, ఇతర పథకాలకు డబ్బులు లేవన్నారు. తెలంగాణలో తమ పార్టీ అధికారంలో లేకపోయినా తొమ్మిది లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. నలుగురు ఎంపీలు ఉన్నప్పుడే ఇన్ని నిధులు ఇస్తే, ఎక్కువ మంది ఎంపీలను గెలిపిస్తే ఎన్ని నిధులు వస్తాయో ఆలోచించాలన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధికి నిధులు కేటాయించారని పేర్కొన్నారు. మాజీ సిఎం కెసిఆర్ ఏడు లక్షల కోట్లు అప్పు చేసి వెళ్తే, ప్రజలు ఇబ్బందులు పడకూడదని కేంద్రం నిధులు ఇస్తోందన్నారు. ఇన్ని అప్పులు ఉన్నా పథకాలు కొనసాగుతున్నాయంటే దానికి కారణం మోడీ అన్నారు.తెలంగాణలో 14, 15 ఎంపీ సీట్లు గెలిపిస్తే తొమ్మిది లక్షల కోట్లు కాదు, రూ. 25 లక్షల కోట్లు తీసుకొస్తామన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అని దుష్ప్రచారం చేస్తున్నారని, మేం కూడా కాంగ్రెస్‌పై అసత్య ప్రచారం చేసే అవకాశముందన్నారు. కానీ అలా చేయమని కాళేశ్వరం మొత్తాన్ని విడిచిపెట్టి మేడిగడ్డ ఒక్కదాన్ని మాత్రమే పట్టుకుంటున్నారని పేర్కొన్నారు. ఇది ఆవును వదిలిపెట్టి తోకను పట్టుకున్నట్లు ఉందని, రాజకీయం కోసం మేడిగడ్డ సమస్యను వాడుకుంటున్నారని మండిపడ్డారు. కవితను అరెస్ట్ చేయకపోవడంతో బిఆర్ఎస్‌తో కుమ్మక్కు అయ్యామని విమర్శలు చేయడం నిజం కాదన్నారు. కెసిఆర్ కుటుంబంపై చర్యలకు రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నా కాంగ్రెస్ అధిష్టానం



ముందుకు సాగనివ్వడం లేదన్నారు. చేవెళ్లలో రెండు లక్షల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. నాకు టికెట్ ఇస్తారని ఇప్పటి వరకు ఎవరూ నమ్మకంగా చెప్పలేదన్నారు. గతంలో పని చేసినట్లే ఇపుడు కూడా పని చేస్తున్నానని తెలిపారు. గతంలో పది గంటలు పని చేసేవాడినని, ఎన్నికల సందర్భంగా 16 గంటలు పని చేస్తున్నానని తెలిపారు.అనంతరం చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం ప్రసంగిస్తూ కాంగ్రెస్ ఇస్తానన్న గ్యారెంటీలు పూర్తి స్థాయిలో అందజేయాలని, కృష్ణా, గోదావరి జలాలు రంగారెడ్డి జిల్లాకు అందలేదన్నారు. చేవెళ్లకు ఇప్పటి వరకు న్యాయం జరగలేదని, ప్రస్తుతం ఎంపి అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గంలో రోడ్లు ఏమాత్రం బాగాలేవని, రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్, అజ్మీరా బాబీ, రాంరెడ్డి, బొక్కా నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గత వారం రోజుల్లో ఓటరు చేర్పులు,మార్పులకు ,తొలగింపులకు సంబంధించి 7,773 దరఖాస్తులు పరిష్కరించాం....

**- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జెసి బి.లావణ్యవేణి...**


**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** ఏలూరు జిల్లాలో గత వారం రోజుల్లో ఓటరు చేర్పులు,మార్పులకు ,తొలగింపులకు సంబందించి 7,773 దరఖాస్తులు పరిష్కరించామని మరో 3752 పరిష్కార దశలో ఉన్నాయని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కు తెలిపారు. విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఫారం ల తొలగింపులు, ఎపిక్ కార్డుల ముద్రణ మరియు పంపిణీ స్థితి, శిక్షణా కార్యక్రమాలు, ఫిర్యాదులు,ప్రతికూల వార్తలు, డిఈఎంపి, జిల్లా కంట్రోల్ రూమ్/సోషల్ మీడియా సెల్ ఏర్పాటు, ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ/ నివేదిక నిర్వహణ వ్యవస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల నుండి జిల్లా నోడల్ అధికారుల నియామకం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ , జిల్లాలోని వివిధ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులైన జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, ఐటిడిఎ పిఓ యం.సూర్యతేజ,నూజివీడు,జంగారెడ్డిగూడెం ఆర్డీవో లు వై.భవాని శంకరీ,కె.అద్దయ్య,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం.ముక్కంటి,కె.భాస్కర్ కలెక్టరేట్ పరిపాలనాధికారి కె. కాశీ విశ్వేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏలూరు జిల్లాలో తీసుకున్న చర్యలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా కు కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ తెలియజేసారు. ఓటర్ల జాబితాపై దినపత్రికలలో 30 వార్తంశాలు ప్రచురితం కాగా వాటిపై చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 1743 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఎఇఆర్ఓ, ఎస్ హెచ్ ఓ, సెక్టార్ ఆఫీసర్లతో పరిశీలించమని చెప్పడం జరిగిందని ఇదే సమయంలో కొత్త తహశీల్దార్లు వచ్చినందున వారిని కూడా పరిశీలించమని ఆదేశించామని రెండు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ఈనెల 2వ తేదీన సెక్టర్ ఆఫీసర్లకు, 4వ తేదీన ఎన్నికల వ్యయ మోనటరింగ్ కమిటీలకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎపిక్ కార్డుల ముద్రణ మరియు పంపిణీ స్థితి, తదితర అంశాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారికి కలెక్టర్ వివరించారు.




# జగనన్న విద్యా దీవెన నిధుల విడుదల...

**- విద్యార్థుల, తల్లుల జాయింట్ ఖాతాల్లో రూ.26.42 కోట్లు జమ 32,452 మంది విద్యార్థులకు లబ్ధి..**

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** ఏలూరు జిల్లాలో జగనన్న విద్యా దీవెన పథకం కింద అక్టోబరు–నవంబరు 2023 త్రైమాసికానికి సంబందించి 32,452 మంది విద్యార్థులకు సంబంధించి వారి తల్లులు, విద్యార్థుల జాయింట్ బ్యాంక్ ఖాతాలకు రూ. 26.42 కోట్లు నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం కృష్ణా జిల్లా పామర్రులో నిర్వహించిన జగనన్న విద్యా దీవెన కార్యక్రమంలో కంప్యూటర్ బటన్ నొక్కి నేరుగా తల్లులు, విద్యార్థుల, జాయింట్ ఖాతాల్లో డబ్బులు జమచేయగా ఈ కార్యక్రమంలో ఏలూరు కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, జిల్లా బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి. నాగరాణి, మైనారిటీ సంక్షేమాధికారి శ్రీనివాసరావు, పలువురు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నమూనా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్న విద్యా దీవెన పథకం కింద అర్హులైన పేద విద్యార్థులు పెద్ద చదువులు చదవాలన్నా సమున్నత లక్ష్యంతో ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏత్రైమాసానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే విద్యార్థుల తల్లులు, విద్యార్థుల ఉమ్మడి ఖాతాల్లో నేరుగా జమ చేస్తోందన్నారు. ఏలూరు జిల్లాలో 8,052 ఎస్సీ విద్యార్థులకు గాను రూ.6.15 కోట్లు, ఎస్.టి విద్యార్థులు 1,478 మందికి రూ. 79 లక్షలు, బి.సి విద్యార్థులు 14,835 మందికి రూ.12.13 కోట్లు, ఇ.బి.సి విద్యార్థులు 2,728 మందికి రూ. 2.79 కోట్లు, ముస్లిం మైనారిటీ విద్యార్థులు 852 మందికి రూ. 74 లక్షలు, కాపు విద్యార్థులు 4,137 మందికి రూ. 3.35 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులు 370 మందికి రూ. 29 లక్షలు, వెరశి మొత్తం 32,452 మంది విద్యార్థులు, 29,281 మంది తల్లులకు చెందిన ఉమ్మడి బ్యాంకు ఖాతాల్లో సొమ్ము ప్రభు త్వం జమచేసిందన్నారు. ఏలూరు నియోజక వర్గంలో 2,958 మంది విద్యార్థులకు రూ.2.76 కోట్లు,చింతలపూడి నియోజక వర్గంలో 5,174 మంది విద్యార్థులకు రూ.4.20 కోట్లు, దెందు లూరు నియోజక వర్గంలో 5,807 మంది విద్యార్థులకు రూ.5.01 కోట్లు,కైకలూరు నియోజక వర్గంలో 4,146 మంది విద్యార్థులకు రూ. 3.30 కోట్లు,నూజివీడు నియోజక వర్గంలో 5,542 మంది విద్యార్థులకు రూ.4.77 కోట్లు పోలవరం నియో జక వర్గంలో 4,481 మంది విద్యార్థులకు 3.02 కోట్లు, ఉంగుటూరు నియో జక వర్గంలో 3,175 మంది విద్యార్థులకు రూ.2.47 కోట్లు, గోపాలపురం నియోజక వర్గంలోనీ ద్వారక తిరుమల మండలం లో 1,169 మంది విద్యార్థులకు రూ.90 లక్షలు జమ అయ్యాయి.




# పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు : మంత్రి జూపల్లి

**తెలంగాణ వీణ/కొండాపూర్ :** తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రపంచ దేశాలతో పోటి పడే స్థాయికి తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథిమ్)తో పాటు మాదాపూర్‌లోని శిల్పారామాలయాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా శిల్పారామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పర్యాటక, ఆతిథ్య ఉన్నత విద్యా, శిక్షణ సంస్థగా నిథిమ్‌ను తీర్చిదిద్దుతామన్నారు. నిథిమ్ అకాడమిక్ బ్లాక్‌లోని తరగతి గదులను, హాస్పిటాలిటీ బ్లాక్‌లోని కిచెన్, బేకరీ, ట్రైనీ రెస్టారెంట్ మాక్ రూమ్స్‌లను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.బోధన, బోధనేతర ఉద్యోగులు, సిబ్బందికి యూజీసీ స్కేల్ ప్రకారం వేతనాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఫారెన్ లాంగ్వేజ్ కోర్సులను విద్యార్థులకు అందించేలా ఇఫ్లూతో అసోసియేట్ అయ్యేలా చూడాలన్నారు. శిల్పారామం నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, అధ్యయనం చేసి శిల్పారామం ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ, నిథిమ్ డైరెక్టర్ కే నిఖిల, టీఎస్టీడీసీ ఎండీ రమేష్ నాయుడు, శిల్పారామం ప్రత్యేక అధికారి జీ కిషన్‌రావు, నిథిమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మిషెల్ జే ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.



## గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



**తెలంగాణ వీణ/కాప్రా:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీలు కచ్చితంగా అమలుకు కట్టుబడి ఉందని చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను శుక్రవారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రజాపాలనలో అభయహస్తం 6 గ్యారంటీలను దరఖాస్తు చేసుకోనివారు మున్సిపల్ ఆఫీసులలో దరఖాస్తు చేసుకొని పథకాలను పొందువచ్చని సూచించారు. గృహ జ్యోతి పథకం ద్వార 200 యూనిట్ల లోపు కరెంటు వాడుకున్న వారికి జీరో బిల్లు అందిజేస్తారని తెలిపారు. ఈ పథకం పేదవారి కుటుంబాల్లో వెలుగు నింపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీ ఈ సుభాష్ , ఏ డీ ఈ ముత్తయ్య , ఏ ఈ రామకృష్ణ , కుషాయిగూడ అసోసియేషన్ ప్రతినిధులు బత్తుల శ్రీకాంత్ యాదవ్, వెంకటేష్, క్రాంతి,సాకేత్ గౌడ్,చరణ్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారాం రెడ్డి,డివిజన్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి,బాల్ రెడ్డి,యాదగిరి,అంజి రెడ్డి, కె వి ఎల్ ఎన్ రావు,గోపాల్ యాదవ్,సతీష్ గౌడ్ కరీం,వంశీ, సర్ఫారాజ్, హీరా లాల్ నాయక్,లింగం నాయక్,ఖదీర్,బాల్ నర్సింహ,భాను,వెంకట్ రెడ్డి మూస్తాక్ లు పాల్గొన్నారు.

## లష్కర్ జిల్లాను ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** సికింద్రాబాద్‌ను (లష్కర్) జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా ఏర్పాటు ఆవశ్యకత గురించి మంత్రికి వారు విన్నవించారు.కాగా, జిల్లా ఏర్పాటు విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రజలకు ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి బాల రాజ్ యాదవ్, ఉపాధ్యక్షుడు శైలేందర్, శ్రీకాంత్ రెడ్డి, రవీందర్ సాగర్, సునీల్ తదితరులు ఉన్నారు.

## రామేశ్వరం కేఫ్‌లో పేలుళ్లు..

**హైదరాబాద్‌లో హైఅలర్ట్ ప్రకటించిన పోలీసులు**

**తెలంగాణ వీణ/బెంగళూరు:** బెంగళూరులోని రామేశ్వరం కేఫ్ పేలుళ్ల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు అప్రమత్తమయ్యారు. నగరంలో హైఅలర్ట్ ప్రకటించారు. స్పెషల్ బ్రాంచి పోలీసులను అప్రమత్తం చేశామని.. కీలక ప్రాంతాల్లో తనిఖీలు జరుపుతున్నట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.బెంగళూరులోని కుందలహళ్లిలోని రామేశ్వరం కేఫ్ వద్ద పేలుడు ఘటన శుక్రవారం మధ్యాహ్నం కలకలం సృష్టించింది. ఈ పేలుడు ధాటికి 9 మందికి తీవ్ర గాయాలయ్యాయి. అయితే మొదట గ్యాస్ సిలిండర్ పేలిందని అందరూ భావించారు. కానీ అది జరగలేదు. ఓ గుర్తు తెలియని వ్యక్తి కేఫ్‌లో ఉంచి వెళ్లిన బ్యాగులో పేలుడు సంభవించినట్లు కర్ణాటక ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయాన్ని సీఎం సిద్ధరామయ్య అధికారికంగా ప్రకటించారు. ఓ వ్యక్తి కేఫ్‌లో బ్యాగు పెట్టి వెళ్లిన దృశ్యాలు అక్కడున్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయని తెలిపారు. ఆ బ్యాగులో ఉన్న ఐఈడీ కారణంగానే పేలుళ్లు జరిగాయని పేర్కొన్నారు.



## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన చైర్మన్



**తెలంగాణ వీణ/కీసర :** నాగారం మున్సిపాలిటీ అభివృద్ధి కి కృషి చేస్తానని చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పెర్కొన్నారు . శుక్రవారం మున్సిపాలిటీ లోని 16వ వార్డు రాజ్ సుఖ్ నగర్‌లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు కృషి చేస్తానని ఆయన అన్నారు. వైస్ ఛైర్మన్ బండారి మల్లేశ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ శ్రీనివాస్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మౌలాలీ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు మహ్మద్ యకూబ్ శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో పార్టీ కండవా కప్పుకున్నారు. కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు యకూబ్ తెలిపారు. మైనార్టీల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి పాల్పడుతానన్నారు.

## దివ్యాంగుడికి వీల్ చైర్ పంపిణీ ...



**తెలంగాణ వీణ/కాప్రా :** కుషాయిగూడ లైన్స్ క్లబ్ ట్రస్ట్ , లైన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగుడు సిద్ధార్థ రాజుకు ఉచితంగా వీల్ చైర్ అందజేశారు. సిద్ధార్థరాజు తండ్రి నాగరాజు తల్లి కళ్యాని చెల్లెలు కళ్యాణి సమక్షంలో సభ్యులు వీల్ ఛైర్ పంపిణీచేశారు. పేద మధ్య తరగతి కుటుంభాలకు కుషాయిగూడ లయన్స్ క్లబ్ అధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నామని ఆసుపత్రి హాస్పిటల్ చైర్మన్ కొత్త రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ నర్సింగ్ గౌడ్, కార్యదర్శి హేమంత్ రాజు, గోపాలరావు, చంద్రశేఖర రావు, రవిశంకర్, వెంకటరెడ్డి, బెనర్జీ , రామచందర్, పురుషోత్తం రావులు పాల్గొన్నారు.

## సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించండి: ఉప కమిషనర్ ముకుంద్ రెడ్డి

**తెలంగాణ వీణ/కాప్రా:** మహానగర పాలకసంస్థ కమీషనర్ ఉత్తర్వుల మేరకు , కాప్రా సర్కిల్ పరిధిలోని ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఆస్తి పన్ను చెల్లింపులవిషయములో ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు 'పరిష్కార వేదిక'ను ఏర్పాటు చేసినట్లు డీసీ ముకుంద్ రెడ్డి తెలిపారు. ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,సమస్యలను పరిష్కరించుకొవాలాని సూచించారు. అస్తీ పన్నులు చెల్లించేందుకు ప్రతి ఆదివారం స్పెషల్ కౌంటర్లు రెవిన్యూ సిబంది అందుబాటులో ఉంటారన్నారు. ఆస్థి పన్ను విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేసేందుకు తమ సిబ్బంది సిద్దంగా ఉంటారని తెలిపారు. 2022-23 ఏడాదికి అపరాధ రుసుము 90% మాఫీతో కేవలం 10% శాతం అపరాధ రుసుము మాత్రమే చెల్లించేందుకు చివరి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆస్తి పన్ను చెల్లించుటకు వారిని ప్రోత్సహించడానికి వన్ టైమ్ స్కీమ్ (ఓటిఎస్) ఆ క్రింద బకాయి ఉన్న వారికి 90% అపరాధ రె రుసుము మాఫీచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోనాలని కోరారు.

# భగత్ సింగ్ 93వ వర్ధంతి గోడ పత్రిక ఆవిష్కరణ

**తెలంగాణ వీణ/కాప్రా:** భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 91వ వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర లు డిమాండ్ చేశారు.ఏ ఐ వై ఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై సమక్షంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాధ్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా.... నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి



ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే, దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్య అనంతరం కుల, మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడన్నారు. మతోన్మాద ముక్త భారతం సాదించడానికి భగత్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యాచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఇనుప కండరాలు, ఉక్కునరాలు గల యువత దేశానికి అవసరం అని ప్రభోదించి సూక్తిగా నిలిచి "ఆత్మ విశ్వాసంకు మించిన ఆయుధం లేదని చాటి చెప్పిన భగత్ సింగ్ ప్రేరణతో, యువజనులతో మమేకమై ఉత్తేజ, ఉద్వేగభరితమైన ఉద్యమాలు సాగిస్తూ ఏ ఐ వై ఫ్ వజనుల గుండెల్లో నిలిచిందన్నారు. సామాజిక, న్యాయం, లౌకిక వాదన పరిరక్షణ, శాస్త్రీయ సోషలిజం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం, అశ్లీల సాహిత్యం, అశ్లీల సినిమాల నిషేధం కోసం, దేశాన్ని చీల్చుడానికి కుట్రలు చేసే వచ్చిన్నకర శక్తులకు వ్యతిరేకంగా, దేశ ఐక్యత, సమైక్యత కోసం ఏ ఐ వై ఫ్ కృషిచేస్తున్నదన్నారు. ఇంతటి పోరాట చరిత్ర కలిగిన ఏ ఐ వై ఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 92వ వర్ధంతి ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా క్రీడోత్సవాలు, వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు, సదస్సులు, ర్యాలీలు, కాగడాల ప్రదర్శన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ%వ% కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ లింగం రవి, నానబాల రామకృష్ణ, యుగంధర్,పేరబోయిన మహేందర్, సత్య ప్రసాద్‌లి తదితరులు పాల్గొన్నారు

---

# యుపిలో దళిత విద్యార్థిపై పోలిస్ కాల్పుల్లో మృతి చెందిన సుమేష్ కుటుంబానికి న్యాయం చేయాలి

**- అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం, కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టిన ఎస్సీ విభాగం కన్వీనర్ అర్షం అశోక్**

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం అజేష్ లిలోథియా ఆదేశాల మేరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సిలైబారా గ్రామంలో దళిత కమ్యునిటికి చెందిన 17 ఏళ్ల బాలుడు సుమేష్ను యూపీ పోలీసులు హతమార్చారని ఒక పార్కులో బాబాసాహెబ్ అంబేద్కర్ బోర్డును ఏర్పాటు చేయడంలో బిజెపి మోడీ ప్రభుత్వంలో యూపీ పోలీసులు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారు, ఈ సంఘటనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సి విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరిగారి ప్రీతం ఆధ్వర్యంలో శుక్రవారం ఈసీఐఎల్ క్రాస్ రోడ్స్ వద్ద సుమేష్ న్యాయం చేకూర్చాలని అంబేద్కర్ సాక్షిగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ నిరసన కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ మాట్లాడుతూ రాంపూర్ నందు సుమేష్ అను (17) సంవత్సరాల దళిత విద్యార్థి పదవ తరగతి పరీక్షాకు హాజరై తిరిగి తన నివాసానికి వెళ్తున్న సమయంలో పోలీసులు కాల్చిన కాల్పులకు సుమేష్ మరణించడం జరిగిందని ఉత్తరప్రదేశ్ పోలీసులు గతంలో జరిగిన హత్రాస్ ఘటన తరహాలోనే ఈ కాల్పుల ఘటనలో సాక్షాలను తారుమారు చేయడానికి సుమేష్ పార్థివదేహాన్ని అత్యవసరంగా ఖననం చేయడం జరిగిందని దళితులపై జరుగుతున్న పైశాచిక దాడులు









హత్యలకు మోడీ ప్రభుత్వం ప్రోత్సహించడం ఇది నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని యూపీ పోలీసుల కాల్పులు మరణించిన సుమేష్ మృతికి సంబంధించిన పరిస్థితులు నిరాధారమైనప్పటికీ అధికారులు సమగ్ర విచారణ అవసరమని నొక్కి చెప్పారు అయినప్పటికీ సాక్షాలను దాచడానికి అత్రాస్లో చేసినట్లు యూపీ పోలీసులు ఈరోజు సుమేష్ ఉదయాన్నే హడావుడిగా దహనం చేశారు. యూపీ లోని మిలాక్ పోలీస్ స్టేషన్ అధికారులు ఎస్డిఎం మరియు తహసిల్దారులతో సహా 25 మంది వ్యక్తులపై సుమేష్ కుటుంబం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ దాఖలు చేసింది సుమేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ కేంద్రంలో మోడీ మెడలు వంచి దళిత జాతిపై నిరంకుశత్వం ధోరణికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న హత్యలు ఇక మేలుకొనుకపోతే కేంద్రంలో మోడీ ప్రభుత్వం దళితులను నామరూపాలు లేకుండా చేస్తుందని కాబట్టి రాబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోని రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని అర్షం అశోక్ పిలుపునిచ్చారు సాయంత్రం టీపీసీసి సెల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సుమేష్ మృతికి సంతాపంగా అంబేద్కర్ సెంటర్ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు పత్తి కుమార్ మధుమోహన్ శ్రీకాంత్ గండి సునీత పిడి సుదర్శన్ అనంతలక్ష్మి నాగుర్లపల్లి శ్రీనివాస్ హెచ్ఆర్ మోహన్ నాగ శేషు వినోద్ గళ్ళ శివకుమార్ సందీప్ మనోహర్ వెంకటేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు స్థానిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఓయూలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహావిష్కరణ

**- మహాత్మ జ్యోతిబాపూలే దృక్పథం సమకాలీన ఆవశ్యకత అనే అంశంపై జాతీయ సదస్సు**

**తెలంగాణ వీణ/ఓయూ:** "మహాత్మా జ్యోతిబా పూలే దృక్పథం – సమకాలీన ఆవశ్యకత" అనే అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని జ్యోతిబా పూలే పరిశోధనా కేంద్రం లో రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. హర్యానాలోని కురుక్షేత్ర విశ్వవిద్యాలయంలో చరిత్ర విభాగం అండ్ మహాత్మా జ్యోతిబా పూలే చైర్ ప్రొఫెసర్ ఎస్.కె. చాహల్ తో కలిసి ఓయూ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవిందర్ యాదవ్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ, రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో ఓయూ జ్యోతిబా పూలే పరిశోధనా కెంద్రం ఈ సదస్సును నిర్వహిస్తోంది. ముఖ్య వక్తగా హాజరైన కురుక్షేత్ర విశ్వవిద్యాలయ అధ్యాపకులు ప్రొఫెసర్ ఎస్.కె. చాహల్ మాట్లాడుతూ.... 19వ శతాబ్దపు సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే ఆచరించి... ప్రచారం చేసిన "సత్య, ధర్మ" తత్వశాస్త్రాన్ని వివరంగా పంచుకున్నారు. పూలే మతపరమైన దృక్కోణాలు, సమకాలీన స్థితిగతులను వెల్లడించారు. ఆ తర్వాత కాలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాగాంధీపై పూలే ప్రభావాలను వివరించారు. జ్యోతిబా పూలే యొక్క "సత్య ధర్మం" తత్వశాస్త్రం... సత్యం, న్యాయం, సమానత్వం, విద్య, సామాజిక సంస్కరణల పట్ల అతని అచంచలమైన నిబద్ధత.... భారతదేశ సామాజిక, మేధో చరిత్రలో మహోన్నత వ్యక్తిగా నిలిపిందని అన్నారు. ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ డి. రవిందర్ యాదవ్ మాట్లాడుతూ.... సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన చారిత్రక సందర్భాల గురించి వివరించారు. జ్యోతిబా పూలే లాంటి మహనీయుల వల్లే.... నేటి సమాజంలో వాక్ స్వాతంత్ర్యం, స్వేచ్ఛ అనుభవిస్తున్నామని అన్నారు. నేటికీ ఓబీసీ పేరుతో వెనకబడిన వర్గాలుగా పేర్కొనటం మానసికంగా





వెనకబడిన వారిగా ముద్ర వేయటమేనని వెల్లడించారు. ఊహించలేని భవిష్యత్తు వైపు సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడంలో సామాజిక శాస్త్రవేత్తల పాత్ర ఎనలేనిదని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ప్రొఫెసర్ బి. రెడ్యా నాయక్ పాల్గొన్నారు. ఎంజెపి ఆర్ సి అండ్ బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు సెమినార్‌కు కన్వీనర్‌గా స్వాగతోపన్యాసం చేశారు. మహాత్మా జ్యోతిబా పూలే లోతైన భావజాలాలను పరిశోధించడం, ఆధునిక సామాజిక-రాజకీయ దృశ్యాలలో వాటి ప్రతిధ్వనిని అన్వేషించడం ఈ సెమినార్ లక్ష్యం అని వివరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రీసెర్చ్ అండ్ రిసోర్స్ సెంటర్( బిఆర్ ఏఆర్ సి) ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. మంగు నాయక్ అండ్ మైనారిటీల డైరెక్టర్ డాక్టర్ సయ్యదా అజీమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు ప్రొఫెసర్ నగేష్, ప్రొఫెసర్ రాములు, ప్రొఫెసర్ సిహెచ్. శ్రీనివాస్, ప్రొఫెసర్ సాయిలు, ప్రొఫెసర్ నర్సిములు, ప్రిన్సిపాల్స్, డీన్స్, రీసెర్చ్ స్కాలర్లు, డెబ్బై ఎనిమిది మంది ప్రతినిధులు, భారతదేశం అంతటా వివిధ రాష్ట్రాల నుండి పేపర్ ప్రజెంటర్లు పాల్గొన్నారు.



శనివారం 2 మార్చి 2024

తెలంగాణ వీణ

# హైదరాబాద్

## రాచకొండ భద్రతా మండలి ఆకృతి, ఉచిత టైలరింగ్ మూడవ బ్యాచ్

**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఘట్‌కేసర్ ఇబ్రహీంపట్నం సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో రాచకొండ భద్రతా మండలి వారి ఆకృతి కార్యక్రమం ద్వారా ప్రారంభమైన మూడవ బ్యాచ్ ఉచిత టైలరింగ్ ట్రైనింగ్ కోర్స్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ సహకారంతో పలు మహిళా సంక్షేమ కార్యక్రమాలు,అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు-2024 సందర్భంగా, మహిళా ఫోరం-షీరా కార్యక్రమాలలో భాగంగా, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్, రాచకొండ కమిషనరేట్ ఆకృతి (టైలరింగ్ ట్రైనింగ్ కోర్స్) సహకారంతో 3వ బ్యాచ్‌ను షీ టీమ్స్ రాచకొండ డీసీపీ ఉషా విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ కోర్సులో ప్రిన్సిపాల్ గుర్తించిన 25 మంది విద్యార్థుల బ్యాచ్ శిక్షణ పొందుతారు. మార్చి ఒకటవ తేదీన ఘట్‌కేసర్‌లో మహిళలకు సాధికారత, ఆర్థిక స్వావలంబన అందించడంలో భాగంగా ఆర్‌కెఎస్‌సి "షీ ఎరా" ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం కింద కుట్టు మిషన్లు మరియు శిక్షకులను ఎంపిక చేసి అందించారు, శుక్రవారం టిఎస్‌డబ్ల్యుఆర్ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం ఘట్‌కేసర్‌లో మహిళల భద్రత మరియు సైబర్‌క్రైమ్ అవగాహనపై వర్క్‌షాప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాచకొండ షీ టీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్




ప్రసంగిస్తూ సైబర్ నేరాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తన ప్రసంగంలో షీ టీమ్స్ డీసీపీ ఉషా విశ్వనాథ్ యువతకు వివిధ సైబర్-దాడుల నుండి తమను తాము రక్షించుకోవడానికి వారికి సహాయపడేలా అనేక ఉపయోగకరమైన సూచనలను అందించారు. విద్యార్థులు వారి కెరీర్‌పై దృష్టి పెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యార్థులకు చక్కటి భవిష్యత్ కెరీర్ కోసం అవసరమైన సహకారం అందిస్తామని ఆమె



హామీ ఇచ్చారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక, రాచకొండ భద్రతా మండలి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు వివిధ కార్యక్రమాల ద్వారా సహకరిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులకు స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా తోడ్పాటు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఫోరమ్ కోఆర్డినేటర్లు అర్చన మన్నె, నందిత, ఆర్‌కెఎస్‌సి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి, ఫోరం సభ్యులు రజని, రాధిక, స్వర్ణ, నిఖత్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డకు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డకు బయలుదేరారు. కేటీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో పాటు ఇతర ముఖ్య నేతలు దాదాపు 200 మంది బస్సులో పయనమయ్యారు. ఈ టూర్లో భాగంగా అన్నారం బ్యారేజ్ను కూడా సందర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖరరెడ్డితో తెలంగాణ భవన్ వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## చిల్కానగర్ శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ హుండీ లెక్కింపు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** శుక్రవారం చిల్కానగర్ శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగింది. గత సంవత్సరం భక్తులు హుండీ లో సమర్పించిన హుండీ ఆదాయం రూపాయలు 1,19,700/- వచ్చిందని ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ కమిటీ సభ్యులు తెలిపారు ఈకార్యక్రమంలో శివాలయం కమిటీ సభ్యులు బూర్గుల రమేష్ , గోనె అంజయ్య, అర్. బలరాం, పైడిపాల గౌరయ్య, బొలబోయిన కృష్ణ, గోనె శ్రీకాంత్, పాల్వంచ విఠల్, మొట్టె పున్నంరాజు, కొంపల్లి రవీందర్, వైద్యుల వీరారెడ్డి, గుర్రాల బీమ్మయ్య, ఈరెల్లి రవీందర్ రెడ్డి, సంఘీ స్వామి యాదవ్, అశోక్ చారి, గడ్డం కృష్ణారెడ్డి, పిట్టల శ్రీరాములు, వాసు , శివ, డప్పు దత్తసాయి, తెలంగాణ సంపత్ తదితరులు పాల్గొన్నారు.


## పేదలకు వరం గృహజ్యోతి పథకం: ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద మధ్యతరగతి వర్గాలకు వరంగా మారుతున్నాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర అభివృద్ధినే ధ్యేహంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలు సందర్భంగా శుక్రవారం చిలుకానగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే రెండు పథకాలు అమలవుతుండగా కొత్తగా మరో రెండు పథకాలు అమల్లోకి రావడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్ ,ఆగం రెడ్డి ,నల్లవెల్లి మహేష్ ముదిరాజ్ ,ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్ ,బూర్గుల రమేష్ గౌడ్ ,బొట్టు రాజేష్ , మంచాల రఘు ,పల్లె రమేష్ గౌడ్ మహిళా కాంగ్రెస్ నాయకులు సుశీల అమర్ ,సత్యం ,పాస్తా శ్రీరాములు ,దండుగల శంకర్ గండికోట గణేష్ , శ్రవణ్ , జగదీష్ ,కిరణ్ కుమార్ డేవిడ్ ,సుడుగు భాస్కర్ రెడ్డి , రమేష్ ,రాజేష్ ,రాధా కృష్ణ ,ప్రేమలత ,గీత ,శోభ రెడ్డి ,సంధ్య ,విజయ ,నీళ్ల ,భాగ్యలక్ష్మి ,జోతి ,రమాదేవి ,సునీత ,పూర్ణిమ ,లలిత ,మౌనిక ,లక్ష్మి ,బి .సి సెల్ ,ఎస్ సి సెల్ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ఏసీబీ వలలో విద్యుత్ అధికారి అకౌంట్ ఆఫీసర్ విజయసింహారెడ్డి





Press Note No. 33 Date: 01.03.2024

JUNIOR ACCOUNTS OFFICER, TSSPDCL, HABSIGUDA, HYDERABAD IN ACB NET

On 01.03.2024 at about 1420 hours the AO: Sri. Sama Vijayasimha Reddy, Junior Accounts Officer, TSSPDCL, Habsiguda, Hyderabad was caught by ACB, Hyderabad City Range -II Unit when he demanded and accepted the bribe amount of Rs 35,000/- from the complainant Sri M. Bharat, Artisen at Office of the ADE, Nacharam for showing official favour i.e. "to process and sanction the pending salary bill of the complainant". The Accused Officer thereby performed his public duty improperly and dishonestly.

The bribe amount was recovered from the possession of AO at his instance. Both the hand fingers of the AO and the contact portion i.e. paper in the drawer of the left side office table of AO yielded positive result in chemical test.

The AO:Sri. Sama Vijayasimha Reddy, Junior Accounts Officer, TSSPDCL, Habsiguda, Hyderabad is being arrested and produced before the Hon'ble Prl. Special Judge for SPE and ACB cases, Court at Nampally, Hyderabad. The Case is under investigation.

CALL PHONE NUMBER 1064 (TOLL FREE NUMBER)

In case of demand of bribe by any public servant, the public are requested to contact Toll Free Number of A.C.B, i.e 1064 for taking action as per law.

P.R.O.
Anti Corruption Bureau,
T.S., Hyderabad.

**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఏసీబీ వలలో టిఎస్ఎస్ పిడిసిఎల్ హబ్సిగూడ జూనియర్ ఎకౌంట్ ఆఫీసర్ సామ విజయసింహారెడ్డిని ఎం భరత్ తన యొక్క పెండింగ్ జీతమునుని మంజూరు చేయమని అడిగినందుకు 35 వేలు లంచం డిమాండ్ చేయగా ఎం భరత్ ఏసీబీ అధికారులను సంప్రదించి అకౌంట్ ఆఫీసర్ విజయసింహారెడ్డి కి 35000 ఫిర్యాదుదారుడు ఎం భరత్ డబ్బులు ఇస్తున్నప్పుడు ఏసీబీ హైదరాబాద్ సిటీ రేంజ్ 2 యూనిట్ అధికారులు విజయ్ సింహా రెడ్డి ది అకౌంట్స్ ఆఫీస్ దగ్గర రెడ్ హ్యాండు గా పట్టుకున్నారు , రసాయన పరీక్షల ద్వారా ఆయన లంచం తీసుకున్నట్టుగా ప్రూఫ్ చేశారు, ఏవో సామ విజయ సింహారెడ్డి అకౌంట్ ఆఫీసర్ ను అరెస్టు చేసి పి ఆర్ ఎల్, ఎస్ పి ఈ ఏసీబీ కేసులకు ప్రత్యేక న్యాయమూర్తి హైదరాబాద్ నాంపల్లి కోర్టు లో హాజరు పరుస్తామని అన్నారు.

## గ్రామాల్లో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి: ఎంపీపీ వైయస్సార్



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఎంపీడీవో గీతారెడ్డి తో కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్ళని ప్రతి ఇంటికి అందజేసే విధంగా కృషి చేయాలని రానున్న వేసవి కాలం దృష్ట్యా గ్రామాలలో త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు,ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. పైప్ లైన్ లికేజిలు లేకుండా చూడాలని, గ్రామాల్లో ఉన్న బోర్లను,బోర్ బావుల మోటర్లు రిపేరు చేపించాలని, గ్రామంలో ఉన్న త్రాగు నీటి వనరులను అన్నింటిని వాడుకలోకి తీసుకురావాలని తెలిపారు. గ్రామాల్లో పైపులైన్ పొడిగింపు,మోటర్లు కొనుగోలు వంటివి ఏమైనా ఉంటే ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ప్రతిపాదనలు అందజేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## కొంపల్లిలో బిజెపి పార్లమెంటు శాఖ విలేకరుల సమావేశం...

**తెలంగాణ వీణ/కొంపల్లి:** మోడి నాయకత్వంలో రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ఎవరికి టిక్కెట్ ఇచ్చిన వారికి మా పూర్తి మద్దతు ఉంటుంది. పార్టీ కార్యకర్తలగా బూతు స్థాయి నుండి నియోజకవర్గం స్థాయి వరకు పని చేసి బి.జె.పి అభ్యర్థి ని గెలిపించుకుంటాము. కొన్ని వార్తాపత్రిక లలో వచ్చిన కమలదళం లో చిచ్చు అనేది అవాస్తవం. ఫిర్ ఏక్ బార్ మోడి. ఈ సారి పార్లమెంటు ఎన్నికలలో 370 నుండి 400 సీట్లే మా టార్గెట్. మల్కాజిగిరి పార్లమెంటు బి.జె.పి శాఖ లో ఎలాంటి విభేదాలు లేవు. అవినీతి లేని అభివృద్ధి చేసే ఎకైక పార్టీ భారతీయ జనతా పార్టీ దేశంలోనే మల్కాజిగిరి పార్లమెంటు మినీ భారతదేశం....కావున ఆశావాదులు ఉన్నారు. ఎవరు పోటీలో ఉన్న అభ్యర్థి ఎవరైనా మేము గెలుపించుకుంటాము. మల్కాజిగిరి లో పక్కా గెలిచి మోడి జీ కి బహుమతి ఇస్తాము. భారతీయ జనతా పార్టీ జాతీయ పార్టీ ,ప్రజల పార్టీ.... పార్టీ లో స్థానికులు స్థానికేతరులు అనే భావన ఉండదు....కొత్తవారు, పాతవారు అనే భేదాబిప్రాయం లేదు.



## దుబాయ్ హవాలా ఆపరేటర్‌పై ఇడి దాడులు

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ:** మహదేవ్ యాప్‌తో ముడిపడిన మనీ లాండరింగ్ కేసులో తాజాగా దాడులు నిర్వహించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) అధికారులు దుబాయ్‌కు చెందిన ఒక హవాలా ఆపరేటర్‌కు సంబంధించిన రూ.580 కోట్లకు పైగా సెక్యూరిటీ హోల్డింగులను స్తంభింపచేయడంతోపాటు రూ.5.64 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారని అధికార వర్గాలు శుక్రవారం తెలిపాయి. కోల్‌కత, గురుగ్రామ్, ఢిల్లీ, ఇండోర్, ముంబై, రాయచూర్‌లోని వివిధ ప్రదేశాలలో ఫిబ్రవరి 28న దాడులు మొదలయ్యాయని వారు చెప్పారు. మహదేవ్ ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ యాప్‌కుసంబంధించి దర్యాప్తు జరుపుతున్న ఇడికి ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు, అధికారులకు సంబంధం ఉన్నట్లు వెల్లడైంది. ఈ కేసులో హరిశంకర్ టిబ్రేవాల్ అనే హవాలా ఆపరేటర్‌ను ఇడి గుర్తించిందని వర్గాలు తెలిపాయి. కోల్‌కతాకు చెందిన టిబ్రేవాల్ ప్రస్తుతం దుబాయ్‌లో ఉంటున్నాడని వారు చెప్పారు. టిబ్రేవాల్‌కు చెందిన రూ.580.78 కోట్ల విలువైన సెక్యూరిటీ హోల్డోంగులను ఇడి స్తంభింపచేసినట్లు వారు చెప్పారు. ఈ కేసులో ఇప్పటివరకు 9 మందిని ఇడి అరెస్టు చేసింది.




## వేసవిలో తెలుగు రాష్ట్రాల్లో భారీగా వడగాల్పులు: ఐఎండి హెచ్చరిక

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఈసారి వేసవికాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని%ా% తెలుగు రాష్ట్రాల్లో భారీగా వడగాల్పులు వీస్తాయని ఐఎండి హెచ్చరించింది. ఎల్‌నినో పరిస్థితులు ఉంటాయన్న అంచనాల మేరకు ఎండల ప్రభావంతో ఇబ్బందులు తప్పవని హెచ్చరించింది. ఈశాన్య భారతం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర కర్ణాటక , మహారాష్ట్ర, ఒడిశాలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే అధికంగా వడగాల్పులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. మార్చి నుంచి మే మధ్యలో దేశంలోని అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులు కొనసాగుతుండటం వల్ల మధ్య పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర జలాలు వేడెక్కడం , వేసవికాలమంతా కొనసాగుతుందన్నారు. ఆ తర్వాత పరిస్థితులు సాధారణ స్థితికి చేరే అవకాశం ఉందని తెలిపారు. దేశంలో మార్చి నెలలో మాత్రం సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.



# మేడిగడ్డకు మరమ్మతులు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**తెలంగాణ వీణ/కేపీహెచ్‌బీ కాలనీ(హైదరాబాద్) :** కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణను కాళేశ్వరం ప్రాజెక్టుతో సస్యశ్యామలంగా మార్చిన అపరభగీరథుడు మాజీ సీఎం కేసీఆర్ అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పిలుపుమేరకు మేడిగడ్డ ప్రాజెక్టును కార్పొరేటర్లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి ప్రాణహిత నీళ్లు ఆంధ్ర ప్రాంతానికి తరలిపోతున్నా పట్టించుకున్న నాథుడే కరువయ్యారని ఆరోపించారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలన్న ఉద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బారాజ్‌లను నిర్మించి వాటిద్వారా ఎల్లంపల్లి రిజర్వాయర్‌కు ఎత్తిపోతలతో సాగునీటిని తరలించారన్నారు. ఈ ప్రాజెక్టుతో తెలంగాణ ప్రాంతంలో సాగు విస్తీర్ణం పెరిగి



సస్యశ్యామలంగా మారిందన్నారు.మేడిగడ్డ బారేజ్‌లోని రెండు పిల్లర్లు కుంగిన విషయంపై కాంగ్రెస్ పార్టీ నేతలు మొత్తం ప్రాజెక్టుపైనే విమర్శలు చేయడం సరికాదన్నారు. కుంగిన పిల్లర్లకు మరమ్మతులు చేయడం లేదని. ప్రాజెక్టులో నీళ్లు నింపకుండా కాలయాపన చేస్తూ రైతాంగానికి సాగునీటిని అందించకుండా జాప్యం చేస్తుందని మండిపడ్డారు. కాళేశ్వరం జలాలతో బీడు భూములకు సాగునీటిని అందించే చర్యలు వేగవంతం చేయాలన్నారు.రాజకీయాలు మానుకుని పిల్లర్లకు మరమ్మతు చేపట్టి కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోసి రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, శిరీషాబాబూరావు, సబీహాబేగం, సతీశ్‌గౌడ్, ముద్దం నర్సింహయాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, జూపల్లి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## శ్రీ చైతన్య విద్యానికేతన్‌లో గ్రాడ్యుయేషన్ సెలబ్రేషన్స్





**తెలంగాణ వీణ/జగదీర్‌గుట్ట:** చైతన్య విద్యా నికేతన్ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే, సైన్స్ ఫేర్ నిర్వహించారు.ఈ వేడుకలలో విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలు, ప్రసంగాలు మరియు సైన్స్ ప్రాజెక్ట్స్ తో విద్యార్థుల తల్లితండ్రులను, ఉపాధ్యాయులను ఆకర్షించారు.గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ప్రిప్రైమరి విద్యార్థులకు ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు పాఠశాల కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. అలాగే ఈ నెల 26న జరిగిన సెల్ఫ్ గవర్నింగ్ డేలో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ,తృతీయ మరియు పార్టీస్పెషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ మంగ దేవి, డాక్టర్ శృతి విద్య,నిఖిల్,సాయితేజ వైస్ ప్రిన్సిపాల్ సరిత ఇన్చార్జి గీత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతం



**తెలంగాణ వీణ/చింతలపూడి:** చింతలపూడి మండలంలో, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. చింతలపూడి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, అర్పణ జూనియర్ కళాశాల, రెండు పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 470 మంది విద్యార్థులకు 411 మంది విద్యార్థులు హాజరైయారని 59 విద్యార్థులు గైహాజరైన్నారు.అర్పణ జూనియర్ కళాశాలలో 389 విద్యార్థులకు, 361 మంది విద్యార్థులు హాజరైనారని 28 మంది గైహాజరైనట్లు తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి: మలేరియా అధికారి గోవిందరావు వెల్లడి




**తెలంగాణ వీణ/ఏలూరు రూరల్:** పరిసరాలు పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం వలన అనేక అంటూ వాదులు మనకు సంక్రమించే అవకాశం ఉందని కాబట్టి ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రత వ్యక్తిగత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు సూచించారు స్థానిక ఏలూరు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తంగిల్లమూడి, ఎం ఆర్ సి కాలనీ -2 కబాడీ గూడెంలో ప్రజలకు పర్సనల్ పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన టైఫాయిడ్, నులిపురుగు వ్యాధి, కామెర్లు నీళ్ల విరోచనాలు అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులైన డెంగు, మలేరియా , చికెన్ గన్యా మొదలు వ్యాధి నుండి మనలను మనం సంరక్షించుకోవచ్చని కాబట్టి వారానికి ఒకసారి లేక రెండుసార్లు నీటి నిల్వ ప్రాంతాలైన తొట్టెలు డ్రమ్ములు ఓవర్ హెడ్ ట్యాంకులు పరిశుభ్రపరచుకున్నట్లయితే ప్రమాదకరమైన మలేరియా దోమలు, డెంగు దోమలు పెరగకుండా అరికట్టుకోవచ్చని అలాగే పనికిరాని వస్తువులైన టైర్లు కొబ్బరి బొండాలు ప్లాస్టిక్ వస్తువులు టీ గ్లాసులు ఎప్పటికప్పుడు విసర్జించాలని మనకు ఎక్కువగా హాని చేసే దోమలు మంచినీటి నిల్వ ప్రాంతాల్లో పెరుగుతాయి కాబట్టి తరచుగా క్లీన్ చేసుకుని మూతలు పెట్టుకొని సూచించారు అలాగే మార్చి 3వ తేదీ పల్స్ పోలియో ఆదివారం కాబట్టి ఐదు సంవత్సరంలో పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని సూచించారు తద్వారా పోలియో వ్యాధి రాకుండా పిల్లల్ని సంరక్షించుకో వచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు రెహమున్నశాబేగం, నాంచారమ్మ,ఆశా కార్యకర్త ఉమా, వాలంటీర్లు శిరీష, ప్రజలు పాల్గొన్నారు.

## 9 మంది తలసిమియా పిల్లలకు రక్త మార్పిడి జరిపించిన రెడ్ క్రాస్ చైర్మన్ బి.వి కృష్ణారెడ్డి



**తెలంగాణ వీణ/ఏలూరు రూరల్:** ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తల సేమియా కేంద్రంలో 9 మంది తల సేమియా బాధిత చిన్నారులకు రక్తమార్పిడిని నిర్వహించినట్లు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రానున్నదిగా వేసవికాలం మూలాన బ్లడ్ సెంటర్లలో రక్త కొరత ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసి తల సేమియా చిన్నారులను ఆదుకోవాలని కోరారు. ఈరోజు తల సేమియా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులకు 25 మందికి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మానవత సభ్యులు ఎం.బి శంకర రావు ఏర్పాటు చేశారని, ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ పి ఎ ఆర్ ఎస్ శ్రీనివాస్, రెడ్ క్రాస్ కార్యదర్శి కేబీ సీతారాం, గౌరవ కార్యదర్శి కడియాల కృష్ణారావు, రెడ్డి, పి ఆర్ ఓ కే వి రమణ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాల పోస్టర్‌ను ఆవిష్కరించిన సొంగ రోషన్ కుమార్



**తెలంగాణ వీణ/చింతలపూడి:** చింతలపూడి నియోజకవర్గం బిఈ రోజు చింతలపూడి లో టీడిపి కార్యాలయంలో సూపర్ 6 పథకాల పోస్టర్ ను టీడిపి జనాసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సొంగా రోషన్ కుమార్ అవిష్కరించారు. అనంతరం సొంగా రోషన్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు గారు, పవన్ కళ్యాణ్ గారు ప్రవేశపెట్టిన నిరుద్యోగులకు 3000 భృతి, స్కూల్ కి వెళ్లే ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది విద్యార్థులకు ఏడాదికి 15000, ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, ప్రతి మహిళకు నెలకు 1500,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే బృహత్తర కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు తీసుకువెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి సూపర్ సిక్స్ పథకాల కిట్ ను బూత్ ఇంచార్జ్ లకు,క్లస్టర్ కన్వీనర్లకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాటూరి వెంకట్రామయ్య,లింగపాలెం మండల అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు, నగర పంచాయతీ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు,చింతలపూడి టౌన్ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం, మండల ప్రధాన కార్యదర్శి కోండ్రు దేవా, ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఎలివేటెడ్ కారిడర్లకు లైన్ క్లియర్.. రక్షణ శాఖ భూముల కేటాయింపులకు కేంద్రం అనుమతి



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** హైదరాబాద్ - కరీంనగర్ రాజీవ్ రహదారితో పాటు హైదరాబాద్- నాగ్‌పూర్ జాతీయ రహదారిపై ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర రక్షణ శాఖ అనుమతి ఇచ్చింది. హైదరాబాద్‌లోని డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణానికి లైన్ క్లియర్ అయింది. జనవరి 5వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతించాలని లేఖను అందించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ప్రభుత్వం.. ఎలివేటేడ్ కారిడార్ల నిర్మాణానికి శుక్రవారం అనుమతులు జారీ చేసింది. హైదరాబాద్ నగర అభివృద్ధికి అత్యంత కీలకమైన కారిడార్ల నిర్మాణానికి అనుమతించినందుకు ప్రధాని మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.హైదరాబాద్ నుంచి కరీంనగర్-రామగుండం పట్టణాలను కలిపే రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ, ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి మొత్తంగా 11.30 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల భూమి అవసరమని రక్షణ శాఖ మంత్రికి సీఎం విజప్తి చేశారు. నాగ్‌పూర్ హైవే (ఎన్‌హెచ్-44)పై కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ మొత్తంగా 18.30 కిలోమీటర్ల మేర ప్రతిపాదించామని, అందులో 12.68 కిలోమీటర్ల మేర ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి, నాలుగు ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలకు, భవిష్యత్తులో డబుల్ డెక్కర్ (మెట్రో కోసం) కారిడార్, ఇతర నిర్మాణాలకు మొత్తంగా 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి సీఎం విజప్తి చేశారు.ఈ ప్రతిపాదనలకు ఇప్పుడు కేంద్రం అనుమతులు ఇవ్వడంతో ఉత్తర తెలంగాణ దిశగా రవాణా మార్గాల అభివృద్ధికి మార్గం సుగమమైంది. అటు నిజామాబాద్, ఆదిలాబాద్, ఇటు కరీంనగర్ రామగుండం వెళ్లేందుకు సికింద్రాబాద్ ఏరియాలోని అత్యంత ఇబ్బందికరంగా మారిన ట్రాఫిక్ సమస్య తొలిగిపోనుంది. హైదరాబాద్ నుంచి శామీర్‌పేట, హైదరాబాద్ నుంచి కండ్లకోయ వరకు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో గ్రేటర్ సిటీ ఉత్తర దిశగా అభివృద్ధి పరుగులు తీయనుంది. కేంద్ర రక్షణ శాఖ సూచనల మేరకు త్వరలోనే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలు తలపెడుతామని అన్నారు.

## మసీదులో నవాజ్ చదివిస్తున్న వ్యక్తిపై కత్తితో దాడి



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** మోహదీపట్నం ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. మురాద్ నగర్ చోటి మసీదులో నమాజ్ చదివిస్తున్న వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచి పారిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఐదు వికెట్ల తేడాతో గుజరాత్‌పై యూపీ వారియర్స్ గెలుపు..!



మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్ -2024) లో శుక్రవారం జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ జట్టుపై యూపీ వారియర్స్ జట్టు ఐదు వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 142 పరుగులు చేసింది. ఆష్ లైగ్ గార్డనర్ 30, ఫోబే లిచ్ ఫీల్డ్ 35, లారా వోల్వార్డ్ 28 పరుగులు చేశారు. యూపీ బౌలర్లలో సోఫీ ఎలకెల్‌స్టోన్ మూడు, రాజేశ్వరి గైక్వాడ్ సింగిల్ వికెట్ తీశారు.గుజరాత్ జెయింట్స్ నిర్దేశించిన 143 పరుగుల లక్ష్యాన్ని యూపీ వారియర్స్ మరో 26 బంతులు మిగిలి ఉండగానే చేరుకున్నది. నాలుగు వికెట్లు కోల్పోయి 143 పరుగులు చేసింది.

# బరిషల్‌దే బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ ట్రోఫీ.. డిఫెండింగ్ ఛాంపియన్లకు షాక్




సుమారు నెలన్నరగా బంగ్లాదేశ్ వేదికగా జరుగుతున్న బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ (బీపీఎల్) - 2024 ట్రోఫీని ఫార్చ్యూన్ బరిషల్ గెలుచుకుంది. పదో సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కొమిలియా విక్టోరియన్స్‌పై బరిషల్.. ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. కొమిలియా నిర్దేశించిన 155 పరుగుల లక్ష్యాన్ని బరిషల్.. 19 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. 2012 నుంచి జరుగుతున్న ఈ టోర్నీలో బరిషల్‌కు ఇదే తొలి ట్రోఫీ కావడం గమనార్హం. తుదిపోరులో టాస్ ఓడిన కొమిలియా.. బ్యాటింగ్‌లో విఫలమైంది. ఆ జట్టులో సునీల్ నరైన్ (5), కెప్టెన్ లిటన్ దాస్ (16), తౌవిద్ హృదయ్ (15)తో పాటు మోయిన్ అలీ (3)లు చేతులెత్తేశారు. వికెట్ కీపర్ బ్యాటర్ మహిదుల్ ఇస్లామ్ (38), ఆండ్రూ రసెల్ (14 బంతుల్లో 27, 4 సిక్సర్లు) ధాటిగా ఆడటంతో కొమిలియా గౌరవప్రదమైన స్కోరు సాధించింది. బ్యాటింగ్‌లో విఫలమైన కొమిలియా.. బౌలింగ్‌లోనూ ఏమంత ప్రభావం చూపలేకపోయింది. బరిషల్ ఓపెనర్లు తమీమ్ ఇక్బాల్ (26 బంతుల్లో 39, 3 ఫోర్లు, 3 సిక్సర్లు), మెహిది హసన్ మిరాజ్ (26 బంతుల్లో 29, 1 ఫోర్, 2 సిక్సర్లు) తొలి వికెట్‌కు 7.6 ఓవర్లలో 76 పరుగులు జోడించారు. వన్ డౌన్‌లో వచ్చిన కైల్ మేయర్స్ (30 బంతుల్లో 46, 5 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడి ఆ జట్టు విజయాన్ని ఖాయం చేశాడు.

## బంగ్లాదేశ్ జట్టుకు కొత్త జెర్సీ.. టైటిల్ స్పాన్సర్ ఎవరంటే..?



సొంతగడ్డపై శ్రీలంకతో జరుగబోయే టీ 20 సిరీస్‌లో బంగ్లాదేశ్ క్రికెటర్లు కొత్త జెర్సీతో బరిలోకి దిగనున్నారు. సీనియర్ జట్టుతో పాటు జనియర్ జట్టు ఆటగాళ్లు కూడా కొత్త జెర్సీలో తళుక్కుమననున్నారు. అవును.. శుక్రవారం ఆ దేశ క్రికెట్ బోర్డు ఢాకాలో కొత్త జెర్సీలను విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో పురుషుల జట్టు సారథి నజ్ముల్ హుసేన్ శాంటో, ఆల్‌రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్‌లు పాల్గొన్నారు. కొత్త జెర్సీలు ధరించి స్టేజ్‌మీద సందడి చేశారు.మహిళల జట్టు వైస్ కెప్టెన్ నహిదా అక్తర్, పేసర్ మరుఫా అక్తర్, అండర్ -19 కెప్టెన్లు మహ్ఫుజుర్ రహ్మాన్ రబ్బీ, రబెయా ఖాన్‌లు కూడా కొత్త జెర్సీలు ధరించి ఫొటోలకు పోజిచ్చారు. కన్నుల పండువగా సాగిన ఈ ఈవెంట్‌లో టైటిల్ స్పాన్సర్ పేరును కూడా బంగ్లా క్రికెట్ బోర్డు వెల్లడించింది. పాపులర్ మొబైల్ నెట్‌వర్క్ కంపెనీ రొబి టైటిల్ స్పాన్సర్‌గా వ్యహరించనుందని బీసీబీ పెద్దలు తెలిపారు.

## సర్ఫరాజ్ టీ20ల కంటే టెస్టులకే పనికొస్తాడు..



ఇంగ్లండ్ సిరీస్‌లో భారత జట్టుకు కుర్రాళ్లే కొండంత అండగా నిలిచారు. అరంగేట్రంలోనే సంచలన ప్రదర్శనతో రోహిత్ సేన సిరీస్ గెలవడంలో కీలక పాత్ర పోషించారు. ఈ టెస్టు సిరీస్‌తో టీమిండియాకు సర్ఫరాజ్ ఖాన్ రూపంలో విలువైన ఆటగాడు దొరికాడు. రాజ్‌కోట్ టెస్టులో అరంగేట్రం చేసిన ఈ ముంబై క్రికెటర్ అద్భుతంగా రాణించాడు. దాంతో ధర్మశాల టెస్టుకు ముందు సర్ఫరాజ్‌పై మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడు టీ20 లకంటే సుదీర్ఘ ఫార్మాట్‌కే బాగా సరిపోతాడని దాదా అన్నాడు.'సర్ఫరాజ్ నిఖార్సైన టెస్టు ఆటగాడు. అతడి ఆట టీ20ల కంటే టెస్టులకు బాగా సరిపోతుంది. దేశవాళీ క్రికెట్‌లో అతడు ఎన్నో రన్స్ సాధించాడు. రంజీ ట్రోఫీ, ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో ముంబై తరఫున సర్ఫరాజ్ పరుగుల వరద పారించాడు. ఓ ఆటగాడు పరుగులు సాధిస్తే అది ఎప్పటికీ వృథా కాదు. సర్ఫరాజ్ ఖాన్ విషయంలోనూ అదే జరిగింది' అని గంగూలీ వెల్లడించాడు. ఫస్ట్ క్లాస్‌లో 47 మ్యాచులు ఆడిన సర్ఫరాజ్ 68.74 సగటుతో 4,056 పరుగులు సాధించాడు. అతడి పేరిట 14 సెంచరీలు, 13 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## వరుసగా మూడు టెస్టుల్లో విఫలం.. అయినా పాటిదార్‌ను ఆడించాల్సిందే అంటున్న మిస్టర్ 360

ఇంగ్లండ్‌తో వైజాగ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఎంట్రీ ఇచ్చి ఆ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో కాస్త చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడిన టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ రజత్ పాటిదార్ ఆ తర్వాత వరుసగా ఐదు ఇన్నింగ్స్‌లలో డబుల్ డిజిట్ చేరడానికి నానా తంటాలు పడుతున్నాడు. దేశవాళీ క్రికెట్‌తో పాటు భారత్ 'ఏ'కు ఆడిన క్రమంలో టన్నుల కొద్దీ పరుగులు చేసి సెలక్టర్ల దృష్టిలో పడిన పాటిదార్.. జాతీయ జట్టులో మాత్రం ఆ మ్యాజిక్‌ను రిపీట్ చేయలేకపోతున్నాడు. వరుస వైఫల్యాలతో మూడు టెస్టులలో 63 పరుగులే చేసిన పాటిదార్‌ను ధర్మశాల టెస్టులో పక్కనబెట్టి దేవ్‌దత్ పడిక్కల్‌కు ఛాన్స్ ఇవ్వనున్నట్టు వార్తలు వస్తున్న నేపథ్యంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్.. పాటిదార్‌కు మద్దతుగా నిలిచాడు.డివిలియర్స్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా స్పందిస్తూ.. 'రజత్ పాటిదార్ ఈ సిరీస్ (ఇంగ్లండ్)లో లైఫ్ టైమ్ గుర్తుంచుకునే ఇన్నింగ్స్‌లు ఆడలేదు. కానీ ప్రస్తుతం భారత జట్టులో ఉన్న మంచి విషయం ఏంటంటే కొన్నిసార్లు మనం బాగా ఆడకున్నా ఫలితాలు జట్టుకు అనుకూలంగా వస్తున్నప్పుడు టీమ్‌లో కొనసాగొచ్చు. పాటిదార్ అటిట్యూడ్ బాగా ఉండి అతడి క్యారెక్టర్ డ్రెస్సింగ్ రూమ్‌లో అందరికీ నచ్చితే కెప్టెన్ రోహిత్ శర్మ అతడు టీమ్‌లో ఉండాలని సెలక్టర్లను కోరొచ్చు. ఈ కుర్రాడికి మంచి భవిష్యత్ ఉంది. ప్రస్తుతానికి అతడు పరుగులేమీ చేయకున్నా అతడికి మరిన్ని అవకాశాలిచ్చి చూడండి..' అని అభిప్రాయపడ్డాడు.ప్రస్తుతం భారత జట్టులో కుర్రాళ్లు అంచనాలకు మించి రాణిస్తున్నారని డివిలియర్స్ కొనియాడాడు. జట్టులోకి వచ్చే ఆటగాళ్లు పాజిటివ్ అటిట్యూడ్‌తో ఉన్నారని, వాళ్లకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారని మిస్టర్ 360 అన్నాడు. ఇదిలాఉండగా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను ఇప్పటికే 3-1తో గెలుచుకున్న భారత్.. ఈనెల 7 నుంచి ధర్మశాల వేదికగా ఆఖరి టెస్టు ఆడనుంది. ఈనెల 2 తర్వాత భారత జట్టు ధర్మశాలకు వెళ్లే అవకాశముంది.



# కమిన్స్ వికెట్ల 'సెంచరీ'.. అరుదైన క్లబ్‌లో ఆసీస్ సారథి




ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అరుదైన ఫీట్ సాధించాడు. కంగారూ జట్టు సారథిగా 100 వికెట్లు పడగొట్టాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో డారిల్ మిచెల్‌ను ఔట్ చేసిన కమిన్స్ 100 వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. దాంతో, ఈ ఘనతకు చేరువైన పదో కెప్టెన్‌గా కమిన్స్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ షాన్ పొలాక్, పాకిస్థాన్ మాజీ పేసర్ వసీమ్ అక్రమ్, వెస్టిండీస్ ఆల్‌రౌండర్ జేసన్ హెూల్డర్‌లు ఈ ఫీట్ సాధించారు.ె కెప్టెన్‌గా వందకు పైగా వికెట్లు తీసిన ఆటగాళ్ల జాబితాలో పాక్ మాజీ సారథి ఇమ్రాన్ ఖాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇమ్రాన్ 71 ఇన్నింగ్స్‌ల్లో 187 వికెట్లు తీశాడు. కపిల్ దేవ్ 58 ఇన్నింగ్స్‌ల్లో 111 వికెట్లు తీయగా.. షాన్ పొలాక్ 50 ఇన్నింగ్స్‌ల్లో 103 వికెట్లు పడగొట్టాడు.

## మార్చి 17 నుంచి మియామీ ఓపెన్ .. వైల్డ్‌కార్డ్ ఎంట్రీ ఇస్తోంది వీళ్లే..!



గ్రాండ్‌స్లామ్ టోర్నీల తర్వాత బాగా పాపులర్ అయిన మియామీ ఓపెన్‌మరో 16 రోజుల్లో మొదలవ్వనుంది. ఏటీపీ మాస్టర్స్ 1000 ఈవెంట్స్‌లో ఒకటైన ఈ మెగా టోర్నీలో స్టార్ ప్లేయర్లు బరిలోకి దిగుతున్నారు. బ్రిటన్ టెన్నిస్ స్టార్ ఎమ్మా రాడుకానూ , అమెరికా నల్ల కలువ వీనస్ విలియమ్స్‌లు వైల్డ్‌కార్ట్ ఎంట్రీ దక్కించుకున్నారు. అనారోగ్యం కారణంగా 8 నెలలు బ్రేక్ తీసుకున్న రాడుకానూ ప్రస్తుతం 252 ర్యాంక్‌లో ఉంది. దాంతో, తక్కువ ర్యాంక్ వల్ల ఆమె ప్రీమియర్ డబ్ల్యూటీఏ టోర్నమెంట్‌కు అర్హత సాధించలేకపోయింది. అందుకనే వైల్డ్‌కార్ట్ ఎంట్రీతో మియామీ ఓపెన్‌లో ఆడనుంది.

## గుజరాత్‌లో అంబానీ ప్రీ- వెడ్డింగ్ వేడుక.. తరలివెళ్తున్న మాజీ క్రికెటర్లు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌కు ముందే క్రికెట్ దిగ్గజాలంతా ఒక్క చోట చేరుతున్నారు. ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీ యజమాని, ప్రముఖ వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ చిన్న కుమారిడి ప్రీ -వెడ్డింగ్ వేడుకకు మాజీ ఆటగాళ్లంతా తరలివెళ్తున్నారు. మాజీ సారథి ఎంఎస్ ధోనీ, సచిన్ టెండూల్కర్‌లు కుటుంబంతో కలిసి అనంత్ అంబానీ, రాధికల ముందస్తు పెండ్లితంతులో పాల్గొనేందుకు వెళ్లారు.శుక్రవారం ముంబై విమానాశ్రయంలో మహీ, సచిన్‌లు కుటుంబ సమేతంగా కెమెరా కంట పడ్డారు. మాజీ పేసర్ జహీర్ ఖాన్, ముంబై ఇండియన్స్ కొత్త కెప్టెన్ హార్దిక్ పాండ్యా, పవర్ హిట్టర్ సూర్యకుమార్ యాదవ్, కృనాల్ పాండ్యాలు కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. గుజరాత్‌లోని జామ్ నగర్‌లో అనంత్, రాధికల ప్రీ-వెడ్డింగ్ వేడుకలు మార్చి 1న



మొదలవ్వనున్నాయి.

## ‘గామి’ చాలా అరుదైన చిత్రం : సందీప్‌రెడ్డి వంగా




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'గామి' షోరీల్ ట్రైలర్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్స్‌లోని పిసిఎక్స్ స్క్రీన్‌లోగ్రాండ్‌గా విడుదల చేశారు. పిసిఎక్స్ ఫార్మాట్‌లో తొలిసారిగా విడుదల చేసిన ఈ ట్రైలర్‌ను స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా లాంచ్ చేశారు. 'నేనెవరినో, అసలు ఎక్కడి నుంచి వచ్చానో, నాకీ సమస్య ఎప్పటినుంచి వుందో, ఎంత ప్రయత్నించినా గుర్తు రావడం లేదు' అని విశ్వక్ సేన్ తనను తాను ప్రశ్నించుకునే సన్నివేశంతో ట్రైలర్ ప్రారంభమవుతుంది.ట్రైలర్ ప్రధాన పాత్రల ప్రయాణాన్ని చూపిస్తుంది, ప్రతి కథ దాని అద్భుతంగా ఉంది. మానవ స్పర్శను అనుభవించలేని సమస్య ఉన్న విశ్వక్ సేన్ కథ, అతని జర్నీ అద్భుతంగా వుంది. హీరో తన పాత్రను అద్భుతంగా పోషించాడు. దర్శకుడు విద్యాధర్ ఒక విలక్షణమైన కాన్సెప్ట్‌ని రేసీ స్క్రీన్‌ప్లేతో అద్భుతంగా మలిచాడు. కార్తిక్ కల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ సమర్పిస్తోంది. విద్యాధర్ కాగిత, ప్రత్యూష్ వత్యం స్క్రీన్ ప్లే రాశారు. మార్చి 8న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాపై షోరీల్ ట్రైలర్ చాలా ఆసక్తిని పెంచింది.ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ “ట్రైలర్ చాలా బావుంది. చాలా అరుదైన సినిమా ఇది. ఆరేళ్ల పాటు ఒక సినిమాని అంకితభావంతో చేయడం మామూలు విషయం కాదు. యాక్టర్స్, డైరెక్టర్, నిర్మాతలకు చాలా పాషన్ ఉంటేనే ఇది సాధ్యమవుతుంది”అని అన్నారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ “దర్శకుడు విద్యాధర్ విజన్‌ని బలంగా నమ్మాము. అన్ని సినిమాలు వేరు ఈ సినిమా ఇచ్చిన కిక్ వేరు.చిన్న టీంతో మొదలుపెట్టి ఈ రోజు ఇంత బిగ్ స్క్రీన్‌లో ట్రైలర్ చూడటం చాలా ఆనందంగా వుంది. ఇందులో మాస్ డైలాగులు, ఫైట్స్, ఐటమ్ సాంగ్స్ ఉండవు. కానీ ఇవన్నీ ఇచ్చే ఫీలింగ్ సెకండ్ హాఫ్ లో వుంటుంది. ప్రతి తెలుగు ఫిల్మ్ మేకర్ గర్వంగా చెప్పుకునే సినిమా ఇది”అని పేర్కొన్నారు. దర్శకుడు విద్యాధర్ కాగిత మాట్లాడుతూ “గామి సినిమా చూస్తున్నంత సేపు తర్వాత ఏం జరుగుతుందనే ఆసక్తి ఏర్పడుతుంది. దాని కోసమే ఇన్నేళ్ళు కష్టపడ్డాం. మార్చి 8న కొత్తరం తెలుగు సినిమాని చూస్తారు”అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాందినీ చౌదరి, కార్తీక్ శబరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పాపులర్ మ్యాగజైన్ కవర్ పేజీపై యానిమల్ బ్యూటీ తృప్తి డిమ్రి.. ట్రెండింగ్‌లో స్టిల్స్




ఒక్క సరైన రోల్ పడితే చాలు.. స్టార్‌డమ్ అమాంతం పెరిగిపోవడమే కాదు.. ఫాలోవర్ల సంఖ్య కూడా మిలియన్లకు చేరిపోతుంది. ఇటీవల కాలంలో అలాంటి అరుదైన ఫీట్ సాధించిన భామల్లో తొలి స్థానంలో నిలుస్తుంది ఉత్తరాఖండ్ బ్యూటీ తృప్తి డిమ్రి. రీసెంట్‌గా రణ్‌బీర్‌కపూర్ టైటిల్ రోల్‌లో నటించిన యానిమల్‌లో సెకండ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించిన సూపర్ బ్రేక్ అందుకుంది. ఈ చిత్రంలో జోయా పాత్రలో హాట్ హాట్‌గా అందాలు ఆరబోసి.. కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది.ఈ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తూనే.. మరోవైపు లీడింగ్ ఫ్యాషన్ మ్యాగజైన్‌పై మెరిసింది. రెడ్, వైట్, బ్లాక్ కాస్ట్యూమ్‌లో హాట్ హాట్‌గా హొయలు పోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఇప్పుడీ స్టిల్స్ నెటిజన్లకు నిద్రపట్టుకుండా చేస్తున్నాయి. యానిమల్‌కు ముందు తృప్తి డిమ్రి ఫాలోవర్ల సంఖ్య 60% కాగా.. యానిమల్ రిలీజయ్యాక కేవలం మూడు రోజుల్లోనే రెట్టింపు 1.2 మిలియన్లు దాటిపోయిందంటే.. తృప్తి డిమ్రి క్రేజ్ ఏ స్థాయిలో పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. యానిమల్ తర్వాత గత కొన్నాళ్లుగా గూగుల్‌లో వన్ ఆఫ్ ది మోస్ట్ సెర్చ్‌డ్ పర్సన్‌గా నిలిచింది తృప్తి డిమ్రి.తృప్తి డిమ్రి మత్తెక్కించే కండ్లతో.. మెస్మరైజింగ్ స్కిన్ టోన్‌తో ధగధగ మెరిసిపోతున్న విజువల్స్, ఫొటోలు ఇప్పటికే నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాయి. ఈ బ్యూటీ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తోంది. వీటిలో ఒకటి చిత్రీకరణ దశలో ఉండగా మరొకటి పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.

## సినీ పరిశ్రమలో విషాదం.. ప్రముఖ హాలీవుడ్ సింగర్ కన్నుమూత




సినీ పరిశ్రమలో మరో విషాదం చోటు చేసుకున్నది. ప్రముఖ హాలీవుడ్ సింగర్ క్యాట్ జానిస్ కన్నుమూసింది. 31 ఏళ్ళ క్యాట్ జానిస్ సార్కోమా క్యాన్సర్‌తో బాధపడుతూ గురువారం మృతి చెందినట్లు ఆమె కుటుంబ సభ్యులు ఇన్‌స్టాగ్రామ్‌లో వేదికగా తెలిపారు. ఇక క్యాట్ జానిస్ మరణ వార్తతో హాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో విషాదం అలుముకుంది. క్యాట్ జానిస్ మృతి పట్ల పలువురు హాలీవుడ్ ప్రముఖులు, ఆమె అభిమానులు సోషల్ మీడియా, ఇతర వేదికల ద్వారా సంతాపం వ్యక్తం చేసున్నారు. ఆమె పాడిన డ్యాన్స్ యు అవుట్టా మై హెడ్ష అనే పాట సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ పాట అమెరికా మ్యూజిక్ చార్ట్‌బస్టర్‌లో టాప్ 50లో ఒకటిగా నిలిచింది.

## 28 ఏళ్లకే.. క్యాన్సర్‌తో మాజీ మిస్ ఇండియా కన్నుమూత



మాజీ మిస్ ఇండియా త్రిపుర రింకీ చక్మా కన్నుమూశారు. గత రెండేళ్లుగా క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం రింకీ వయసు 28 ఏళ్లు.త్రిపురకు చెందిన రింకీ చక్మా.. 2017లో మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని ఫైనలిస్ట్‌గా నిలిచారు. రెండేళ్ల క్రితం ఆమె బ్రెస్ట్ క్యాన్సర్ బారిన పడ్డారు. అందుకోసం ట్రీట్‌మెంట్ కూడా తీసుకున్నారు. మొదట తగ్గినప్పటికీ.. ఆతర్వాత మళ్లీ పెరగడం ప్రారంభించింది. వ్యాధి క్రమంగా ఊపిరితిత్తులు, తలకు వ్యాపించింది. చికిత్స అందించినా ప్రయోజనం లేకపోయింది. ఈ క్రమంలో పది రోజుల క్రితం అంటే ఫిబ్రవరి 22న తీవ్ర అస్వస్థతకు గురైన రింకీని కుటుంబ సభ్యులు హుటాహుటిని ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. 2022 నుంచి బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతున్న రింకీ చక్మా.. ఎప్పుడూ దాని గురించి బహిరంగంగా వెల్లడించలేదు. అయితే, చికిత్సకు డబ్బుల కోసం ఆ విషయాన్ని బయటికి చెప్పాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే కొన్నివారాల క్రితం సోషల్ మీడియా వేదికగా తనకు బ్రెస్ట్ క్యాన్సర్ ఉందని వెల్లడించింది. ఆర్థిక సహాయం అందించాలని వేడుకుంటూ సుదీర్ఘ పోస్టు పెట్టింది. తాను రెండేళ్ల నుంచి ఈ వ్యాధితో పోరాడుతున్నట్లు చెప్పింది. దీంతో ఆమె స్నేహితులు తోటి మిస్ ఇండియా పోటీ సహచరులు నిధులు కూడా సేకరించారు. అయినప్పటికీ ఆమె ప్రాణాలను నిలపలేకపో యారు. ఆరోగ్యం క్షీణించి రింకీ ప్రాణాలు కోల్పోయింది. రింకీ చక్మా క్యాన్సర్‌తో మరణించిన విషయాన్ని మిస్ ఇండి యా ఆర్గనైజేషన్ ధ్రువీకరించింది. 2017 లో మిస్ ఇండి యా అందాల పోటీల్లో పాల్గొన్న రింకీ చక్మా.. మిస్ బ్యూటీ విత్ పర్పస్ టైటిల్ గెలుచుకున్నారు. ఆ ఏడాది హర్యానాకు చెందిన మానుషి చిల్లర్ మిస్ ఇండియా కిరీటం దక్కించుకున్నారు.

## ఆసక్తికరంగా మహేశ్ బాబు నయా డెసిషన్.. అభిమానుల్లో జోష్



టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు నెక్ట్స్ ఎస్ఎస్ రాజమౌళి డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. అయితే ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లే ముందు మహేశ్ బాబు ఆసక్తికర నిర్ణయం తీసుకున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఓటీటీ వరల్డ్ షోలు, సినిమాల కోసం తన సమయాన్ని కేటాయించాలనుకుంటున్నాడట. అంతేకాదు టైటిల్‌తో రాబోతున్న ఓ షోకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడట మహేశ్ బాబు.మహేశ్ బాబు ఈ క్రైం థ్రిల్లర్‌ను చూసిన తర్వాత.. దీన్ని ఎవరైనా ఎలా చేస్తారు..? మానవత్వానికి చోటు లేదా..? వాళ్ల చేతులు వణకవా..? అంటూ సుదీర్ఘకాలంగా మైండ్‌లో ప్రశ్నలు తిరుగుతూనే ఉన్నాయి.. అంటూ మహేశ్ బాబు సోషల్ మీడియాలో రాసుకొచ్చాడు. మహేశ్ బాబు తీసుకున్న ఈ నిర్ణయం వేట తనదనంతర పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా షోపై సూపర్ బజ్ క్రియేట్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రిన్స్ తాజా నిర్ణయంతో రాబోయే కాలంలో కొత్త సమస్యలు, కొత్త కథనాలను ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అర్థమవుతోంది. రీసెంట్‌గా గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన మహేశ్ బాబు.. సినిమా సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు.ప్రస్తుతం షూటింగ్ నుంచి విరామం తీసుకున్న మహేశ్ బాబు.. మళ్లీ ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో బిజీ అయ్యేందుకు కావాల్సిన ఎనర్జీని కూడగట్టుకునే పనిలో బిజీగా ఉన్నాడని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం.

## మహా శివరాత్రి కానుకగా ఓటీటీలోకి ‘హనుమాన్’..

టాలీవుడ్ స్టార్ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ హనుమాన్. తేజ సజ్జా కథా నాయకుడిగా నటించిన ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పటివరకు ఈ చిత్రం రూ.300 కోట్లకు పైగా వసూళ్ళను రాబట్టింది. ఇదిలావుంటే ఈ మూవీ ఎప్పుడు ఓటీటీలోకి వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే వారికి గుడ్ న్యూస్ చెప్పారు మేకర్స్.





రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేల్దాం..

తెలుగు దినపత్రిక

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక

మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/

91 90525 22626
91 98485 99616



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written